నవభూమి
హైదరాబాద్
06 జులై,2025 ఆదివారం పేజీలు:16
www.epaper.navabhoomi.in





# కొత్త స్టాంప్ విధానం రూపకల్పనకు కసరత్తు

- వచ్చే శాసనసభ సమావేశాల్లో బిల్లు
- మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించే ఆలోచన
- పాత అపార్ట్ మెంట్‌లకు స్టాంప్ డ్యూటీ వెసులుబాటు
- ముఖ్యమంత్రితో చర్చించి తుది నిర్ణయం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 5:** హైదరాబాద్: గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని భారతీయ స్టాంపు చట్టం 1899ను అనుసరించి తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్. లోకేష్ కుమార్, న్యాయవ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఒఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి భారత ప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై భారత ప్రభుత్వం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు.

సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏపి ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్ధంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

# మహిళ సాధికారతలో తెలంగాణ రోల్ మోడల్

- ఈనెల పది నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవంలా వడ్డీ లేని రుణాలు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- వడ్డీ లేని రుణాలపై ఉత్సవాల తరహాలో పంపిణీ కార్యక్రమాలు
- ప్రభుత్వమే పెట్టుబడి, ప్రభుత్వమే మార్కెట్

11

## కోదాడ మహిళల ఇంజినీరింగ్ కాలేజీపై

# ఆగని రగడ

- నకిలీ డాక్యుమెంట్లతో పర్మిషన్... అధికారులు చర్యలేవీ !
- జేఎన్టీయూహెచ్ అధికారులపై పలు విమర్శలు





**కూకట్‌పల్లి, జూలై 5,(నవభూమి ప్రతినిధి):** కోదాడలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ కాలేజీ భూములకు సంబంధించి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అఫిలియేషన్ పొందిన దుస్థితిపై దారుణ ఉదాహరణ వెలుగు చూసింది. మంగళవారం జేఎన్టీయూ వర్సిటీలో ఇరిగల వెంకటరెడ్డి మెమోరియల్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ వ్యవస్థాపక సభ్యులు కే పీ బీ వి కుమార్ పలు వివరాలను వెల్లడించారు. విద్యా వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ కొందరు మేనేజ్‌మెంట్‌ల చెరలో అధికార యంత్రాంగం ఆమోద ముద్ర వేస్తుండటంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలేజీ భూములుగా చూపించబడిన 10 ఎకరాల 20 గుంటల స్థలానికి అసలు డాక్యుమెంట్లు లేవన్న ఆరోపణలు తలెత్తగా, నకిలీ పత్రాలతో కాలేజీ యాజమాన్యం ఏఐసిటిఈతో పాటు జేఎన్టీయూ ను తప్పుదోవ పట్టించి పర్మిషన్ తెచ్చుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఇప్పటికే 2023లో విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు చేసిన తనిఖీలో డాక్యుమెంట్లు ఫేక్ అని తేలినట్లు సమాచారం. అయితే ఇప్పటి వరకు ఏ ఒక్క చర్యకూ అధికారులు ముందుకు రాకపోవడం గమనార్హం.

**నీల సత్యనారాయణపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టడం లేదు?**

విజిలెన్స్ నివేదికలో కాలేజీకి సంబంధించిన నకిలీ పత్రాల వెనుక ఉన్న నీల సత్యనారాయణపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలంటూ జెఎన్‌టియుకి సూచించినా... అధికారులు, కావాలనే మౌనం వయిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. భూ రికార్డులలో పేరులేని నకిలీ పత్రాలతో కలిగిన కాలేజీకి ఇప్పటికీ అనుమతులు కొనసాగుతుండడం విశేషమే.

**ఫేక్ సర్వే నంబర్లతో మోసం ?**

అసలు సర్వే నెంబర్లు ఇరిగల వెంకటరెడ్డి మెమోరియల్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ కి సంబంధించినవన్న ఆరోపణల మధ్య, వాటినే చూపిస్తూ కోదాడ ఇన్స్టిట్యూట్ మేనేజ్‌మెంట్ డాక్యుమెంట్లు సమర్పించి ఏఐసిటిఈ, జేఎన్టీయూ లను మోసం చేసినట్లు సమాచారం. అత్యంత సున్నితమైన విద్యా వ్యవహారాల్లో నిబంధనలు పక్కనపెట్టి ఆమోద ముద్రలు ఎలా పడుతున్నాయన్నదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

**రెండు రోజుల్లో అఫిలియేషన్ ప్రకటన, కొనసాగుతున్న సస్పెన్స్**


2025, 26 విద్యా సంవత్సరానికి గాను రెండు రోజుల్లో అఫిలియేషన్ జాబితాను ప్రకటించనున్న నేపథ్యంలో, ఈ ఆరోపణలను పరిగణలోకి తీసుకుంటారా ? ఫేక్ పత్రాలతో నడుస్తున్న కాలేజీపై చర్యలు తీసుకుంటారా అన్నదానిపై జేఎన్‌టియు అధికారులు ఇంకా స్పష్టత ఇవ్వలేదు. విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ శాఖలు కేసులు నమోదు చేయాలని స్పష్టంగా రిజిస్ట్రార్‌కు లేఖ రాసినా, నిర్వాహక యంత్రాంగం స్పందించకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమే అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలా అధికారుల నిర్లక్ష్యం వల్ల నకిలీ పత్రాలతో కాలేజీలు నడుస్తుంటే, విద్యా వ్యవస్థ భద్రతే ప్రశ్నార్థకమవుతోందన్న విమర్శలు తలెత్తుతున్నాయి. కఠిన చర్యలు తీసుకోకుంటే మరెన్నో విద్యాసంస్థలు ఇటువంటి మోసాలకు పాల్పడే అవకాశం ఉంది.

# పసిపిల్లల ప్రాణాలకు పొంచిఉన్న ముప్పు

2

# పసిపిల్లల ప్రాణాలకు పొంచిఉన్న ముప్పు

- పాశమైలారం దుర్ఘటనతో రేకెత్తుతున్న అనుమానాలు
- చుట్టూ ఉన్న పరిశ్రమల నడుమ పాఠశాల నిర్వహణతో భయాందోళనలు వ్యక్తం చేస్తున్న స్థానికులు
- చిరునామా ఒకచోట నిర్వహణ మరోచోట
- అనుమతులు లేని, కాలం చెల్లిన వాహనాల వినియోగిస్తున్నట్లు ఆరోపణలు
- జాయ్ స్కూల్ నిర్వాకంపై తలెత్తుత్తున్న అనుమానాలు
- గతంలోనూ పలుమార్లు ఫిర్యాదులు చేసిన స్థానిక నేతలు







**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించాల్సిన పాఠశాల ప్రమాదాలు పొంచి ఉన్న పరిశ్రమల మధ్య నిర్వహిస్తుండడం పట్ల ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గత సోమవారం పాశమైలారంలో సంభవించిన దుర్ఘటన కారణంగా పరిశ్రమల మధ్య నిర్వహిస్తున్న పాఠశాల పై అందరి దృష్టి పడింది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఎన్రిచ్ ప్రాంతంలో నిర్వహిస్తున్న జాయ్ ఇంటర్నేషనల్ పాఠశాల అచ్చంగా పరిశ్రమల మధ్యనే తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పాఠశాల కు సమీపంలో ఒక అమ్మోనియా పరిశ్రమ ఉంది. దీంతో పాటు మరికొన్ని రసాయన పరిశ్రమలు కూడా ఉన్నాయి. ఇటీవల జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రక్కనే ఉన్న మైలాన్ పరిశ్రమలో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన స్థానికంగా అందరికీ తెలిసిన విషయమే.

అంతేకాకుండా మరిన్ని రసాయన పరిశ్రమలు ఉన్న సంగతి తెలిసిందే. కాగా ఇటీవల పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో పదుల సంఖ్యలో వ్యక్తులు మరణించిన సంగతి విదితమే. తరచుగా పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాల్లో కార్మికులతో పాటు స్థానికులు మరణిస్తున్న సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాల పరిశ్రమల మధ్య నిర్వహించడం ప్రశ్నార్థకంగా మారుతోంది. దీనికి తోడు పాఠశాల విద్యార్థులను తరలించేందుకు ఏర్పాట్లు చేసిన వాహనాల పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు లేని,కాలం చెల్లిన వాహనాల్లో విద్యార్థులను తరలిస్తున్నట్లు అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా పాఠశాల సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఐడిఎ బొల్లారం మున్సిపల్ పరిధిలో ఉండగా పాఠశాల నిర్వాహకులు మాత్రం మేడ్చల్ మల్కాజిగిరి పరిధిలో చిరునామా ఉన్నట్టు ప్రచారం చేయడం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఈ పాఠశాల నిర్వహణపై బొల్లారంలోని పలువురు నాయకులు ఎన్నోసార్లు అధికారులకు పిర్యాదులు చేసిన దాఖలాలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు






## జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం

■ రాచకొండ సిపీ సుధీర్ బాబు

**ఉప్పల్ -నవభూమి:** నిత్యం సమాచార సేకరణతో వృత్తిపరమైన ఒత్తిడిని ఎదుర్కొనే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. తాను గతంలో ఇచ్చిన హామీ మేరకు మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు త్వరలోనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. శనివారం ఉప్పల్ ఎస్‌విఎం గ్రాండ్ హోటల్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ అనంతరం టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులు ఆయనను కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు తగిన ఏర్పాటు చేయాల్సిందిగా మల్కాజిగిరి జోన్ డీసీపీ పద్మజా రెడ్డిను కోరారు. వైద్య శిబిరంలో పాల్గొనదలచిన జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులతో కూడిన ప్రజాభితాను సిద్ధం చేసి తనకు సమర్పించాలని ఆయన ఆయన కోరారు. డిసిపి పద్మజా రెడ్డి మాట్లాడుతూ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు త్వరలోనే జర్నలిస్టు కుటుంబాలకు మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా హెల్త్ కమిటీ సభ్యుడు కే చంద్రమౌళి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా మహేందర్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టులు కిషోర్,నరోత్తం రెడ్డి, శ్రీనివాస్, నరసింహారెడ్డి పాల్గొన్నారు



## పాశమైలారం దుర్ఘటనలో మృతులకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** పాశమైలారంలో గత సోమవారం సంబంధించిన దుర్ఘటనలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం బొల్లారంలోని హనుమాన్ మందిరం నుండి గాంధీ బొమ్మ చౌరస్తా వరకు కొవ్వొత్తులు వెలిగించి శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. మృతులకు నివాళిగా శ్రద్ధాంజలి ఘటించారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, మృతుల కుటుంబాలకు మనోధైర్యం నింపాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, ప్రధాన కార్యదర్శి అఖిల్, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 48 మంది లబ్ధిదారులకు రూ.22 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసినఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది ఆపన్న హస్తంగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు సంబంధించిన 48 మంది లబ్ధిదారులకు మంజూరైన 22 లక్షల 10 వేల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, డిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ప్రమోద్ గౌడ్, వెంకటేష్, ఆంజనేయులు, జనార్ధన్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు

## జై స్వరాజ్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ ఇంఛార్జిగా పఠాన్ అక్బర్ ఖాన్ నియామకం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాకు జై స్వరాజ్ పార్టీ లీగల్ సెల్ ఇంఛార్జిగా పఠాన్ అక్బర్ ఖాన్ ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ శనివారం నియమించారు. సీనియర్ న్యాయవాది అక్బర్ ఖాన్ విజయవాడలోని మధురా నగర్ కాలనీ వాస్తవ్యుడు. ఈ సందర్భంగా అక్బర్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో జై స్వరాజ్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తనకు జిల్లా లీగల్ సెల్ బాధ్యతలు అప్పగించిన జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ, జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ వారణాసి మురళి కృష్ణతో పాటు పార్టీలోని ఇతర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# యూనియన్ ఎన్నికల్లో టిఆర్టియు గెలుపు

## ఐఎన్టీయూసీ పై 119 ఓట్లతో గెలిచిన టిఆర్టియుసి



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** బొల్లారం పారిశ్రామిక వాడలోని హర్టెక్స్ పరిశ్రమ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టిసి పై టిఆర్టియుసి 119 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. శనివారం పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో టిఆర్టియుసి కి చెందిన నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ప్రత్యర్థి ఐఎన్టియుసి అభ్యర్థి నరసింహారెడ్డి పై 119 ఓట్లతో విజయం సాధించారు. ఎన్నికల్లో వి.వరప్రసాద్ రెడ్డికి 337 ఓట్లు రాగా, నరసింహారెడ్డికి 218, బి.ఎం.ఎస్'కి 60 ఓట్లు వచ్చాయి. వి.వరప్రసాద్ రెడ్డి విజయంతో కార్మికులు వజయోత్సవ సంబరాలు జరుపుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం వి.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసమే టి.ఆర్.టి.యు.సి అహర్నిశలు పనిచేస్తుందని ఈ విజయం కార్మికులకు అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో హర్టెక్స్ కంపెనీ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, నాయకులు దిననాథ్, శ్రీమన్నారాయణ, రాజారామ్, జనరల్ సెక్రటరీ లక్కన్ సింగ్, కార్మిక నాయకులు ఉద్యానంద్, ధర్మేందర్ యాదవ్, ఉమాకాంత్ యాదవ్, తీవారీ తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ,ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉప్పల్ పారిశ్రామిక ప్రాంతంలో బైక్ ర్యాలీ



**ఉప్పల్ -నవభూమి:** జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఉప్పల్ పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు ఏఐటియుసి యూనియన్ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఆటో ప్రచారం నిర్వహించారు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తొమ్మిదిన జరిగే సార్వత్రిక సమ్మెలో పారిశ్రామిక కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు,బిజెపి అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా నాలుగు లేబర్ కార్డు వెంటనే రద్దు చేయాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జే,వెంకన్న,ఊర్మిళ,గౌస్,వై, వెంకటేశ్వర్లు,భీష్మాచారి,ఆంజనేయులు,స్వామి, జంగయ్య,గంగారాం, నరసింహ,రాజు,వెంకటేష్,ఎల్లయ్య,ఏఐటీయూసీ నాయకులు పరమేష్,జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బికేఎంయు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండు

**సత్తుపల్లి, నవభూమి, జులై 5 :** సిపిఐ అనుబంధ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండు ఆదినారాయణ ఏకగ్రీవ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం జిల్లా మహాసభ కొణిజర్లలో జరిగిన సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో అనేక పోరాటాల నాయకత్వం వహించారన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో బొమ్మరాసిపేట్ జెడ్పిహెచ్ఎస్

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్
- ఎన్‌సిఆర్ అట్లియోస్, హెూవినాహెూలె ఫౌండేషన్ భాగస్వామ్యంతో పాఠశాల పునరుద్ధరణ

**శామీర్‌పేట, జులై 05 (నవభూమి ప్రతినిధి) :** కార్పోరేట్ స్థాయిలో బొమ్మరాసిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పునరుద్ధించబడిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. శనివారం మేడ్చల్ నియోజకవర్గం శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేట్ గ్రామంలో ఎన్ సిఆర్ అట్లియోస్ హైదరాబాద్ ఎన్ జి ఓ హెూవినాహెూలె ఫౌండేషన్ బెంగళూరు భాగస్వామ్యంతో జడ్పీహెచ్ఎస్ ను అన్ని హంగులతో పునరుద్ధించారు. ఈ సందర్భంగా శామీర్‌పేట మండల విద్యాధికారి (ఎంఈఓ) ఆర్.కమలాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే బొమ్మరాసిపేట్ జెడ్పిహెచ్ఎస్ ను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దిన కార్పొరేట్ సంస్థకు, స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలోని ఉన్నత పాఠశాల పునరుద్ధించబడడం గ్రామస్తుల అదృష్టంగా



భావిస్తున్నామని అన్నారు. అన్ని వసతులతో నూతనంగా రూపుదిద్దుకున్న ఈ పాఠశాలలో తమ పిల్లల్ని చదివించేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏడిఈఓ రవీందర్, సంబ్రా ఫౌండేషన్ చైర్మన్ శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పుణ్యవతి, ఎన్ సిఆర్ అట్లియోస్ హైదరాబాద్ సైట్ హెడ్ సాయి కృష్ణ, హెచ్ఆర్ హెడ్ రాధిక, హెూవినాహెూలె ఫౌండేషన్ చైర్మన్ నంది, గ్రామ పెద్దలు లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, గీత, మహేందర్, ఇందిర, రవి కిరణ్ రెడ్డి, పెంటయ్య, ఎన్ సిఆర్ సంస్థ ప్రతినిధులు, హెూవినాహెూలె ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు










# విద్యార్థుల భద్రత, వసతులపై ప్రత్యేక దృష్టి

- పి.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్
- పాఠశాలలో శుభ్రత, పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలి



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, హాస్టళ్ల పరిశుభ్రత, ఆహార నాణ్యత, బోధన విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖిమాట్లాడారు. సమస్యలు,



అవసరాలు, అభిప్రాయాలు స్వయంగా తెలుసుకున్నారు. మీ ఈ భవిష్యత్తు బాగుండాలి అంటే బాగా చదవాలి, ధైర్యంగా ఉండాలని అన్నారు.విద్యార్థుల భద్రత, మౌలిక వసతుల మెరుగుదల కోసం నిరంతరం నిఘా ఉంచాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా టాయిలెట్లు, భోజన శాల, వసతిగృహాలను పరిశీలించి అవసరమైన అభివృద్ధి పై అధికారులకు సూచనలు చేశారు.

ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా భద్రంగా ఉండేలా పాఠశాల వాతావరణం ఉండాలన్నారు . అధ్యాపకులు ఎప్పటికప్పుడు విద్యార్థులతో మాట్లాడుతూ వారిని పరిశీలిస్తూ ఉండాలన్నారు.పాఠశాలలో శుభ్రత, పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** దేశ సామాజిక న్యాయం సాధనకు గొప్ప కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం హబ్సి గూడ చౌరస్తాలో డాక్టర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగతో కలిసి పాల్గొనడం జరిగింది, ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గౌతమ్ కుమార్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మి నారాయణ, మాజీ కౌన్సిలర్లు యాదగిరి, కైలాష్ పతి గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ చారి, సోమి రెడ్డి, మనోహర్ నవీన్ దినేష్, నరేంద్ర రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక అయిన మొహర్రం: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** మొహర్రం సందర్భంగా కర్బాలా యుద్ధంలో ప్రాణ త్యాగాలు చేసిన వారిని తలచుకుందాం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ నాచారం రోడ్ వద్ద గల చాంద్ పాష దర్గా లో జరిగిన మొహర్రం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వారి త్యాగ నిరతిని కొనియాడదాం. మొహర్రం వందనాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, ఆశు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలి

**గార్ల, నవభూమి, జులై 5:** రైతులు ప్రతి ఏటా పంట మార్పిడి విధానాన్ని అవలంబించడం అలవర్చుకోవాలని, దీని వల్ల అధిక దిగుబడులు సాధించడం తో పాటు ఆదాయం రెట్టింపు అవుతుందని మండల వ్యవసాయ శాఖాధికారి కావటి రామారావు, డోర్నకల్ ఉద్యానవన శాఖాధికారి శాంతి ప్రియ రైతులకు సూచించారు. గార్ల మండలం బుద్ధారం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న అయిల్ ఫాం పంట క్షేత్ర సందర్శన శనివారం నిర్వహించారు.

# రైతులకు అందుబాటులో ఏఐ టెక్నాలజీ

- మొబైల్ ఫోన్ ద్వారా శాటిలైట్‌తో ఏఐ టెక్నాలజి
- పంట రోగ ముందస్తుగా నిర్ధారణ
- తక్కువ కూలీ ఖర్చుతో అధిక దిగుబడి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** కృషివాస్ సంస్థవారితో పలుదఫాలుగా నిర్వహించిన సమావేశాలలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంస్థ వారికి యాప్ లో చేయాల్సిన మార్పుల గురించి, సలహాలు సూచనలు ఇచ్చి, ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించిన విషయం విదితమే. తదనుగుణంగా కృషివాస్ సంస్థ వారు తమ యాప్ లో మార్పులు చేసుకొని, ఫీల్డ్ లో పర్యవేక్షించిన అనంతరం, సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషివాస్ సంస్థ ప్రతినిధులతో సమావేశయమయ్యారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వారు తయారుచేసిన ఏఐ టెక్నాలజీతో శాటిలైట్ ఇమేజింగ్ ద్వారా ముందస్తుగానే పంటలకు వచ్చే చీడ పురుగులు, రసం పీల్చే పురుగులను గుర్తించి, వాటిని మొదట్లోనే నిరోధించేవిధంగా టెక్నాలజీ గురించి మంత్రిగారికి వివరించారు. అంతేకాకుండా పంట బయటకు కనిపించే వాటినే కాకుండా పంట అంతర్గతంగా ఉన్న రోగాన్ని కూడా గుర్తించి దానికి నివారణ చర్యలు కూడా సిఫార్సు చేస్తుందని, దీనిద్వారా వాటికి కావాల్సిన నివారణ చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పొలంలో ఎక్కడ ఏ ప్రాంతంలో ఏ మొక్కకు తెగులు సోకిందో ముందు గానే గుర్తించి దానికి పిచికారి చేయాల్సిన మందును కూడా మనకు చెబుతుందన్నారు. దీంతో సంబందిత రైతు ఆ పంటకు పిచికారి చేసి పంటలను సరైన సమయానికి సంరక్షించుకోవచ్చని, అసలు పొలం దగ్గరకి పోకుండా కూడా ఈ యాప్



ద్వారా పంట స్థితిగతులను తెలుసుకోవచ్చని మంత్రిగారికి చెప్పారు. రైతుపంట ఎంత వేశారు, ఎన్ని ఎకరాలలో వేశారు అన్న డేటా కూడా రియల్ టైంలో వ్యవసాయ అధికారులకు లభిస్తుందని అన్నారు. ఎక్కడైతే తెగుళ్ళు ఏర్పడుతుందో, దానినే ముందుగా గుర్తించి, నివారణ దిశగా చర్యలు తీసుకోవడం వలన రైతులకు మిగతా పొలానికి తెగులు ఏర్పడకుండా నివారించి, తక్కువ కూలీ ఖర్చుతో, అధిక దిగుబడి పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఈ ఏఐ యాప్ ద్వారా మరిన్ని ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ముందస్తు సమాచారం, సమస్యను గుర్తించడం, సమస్య చోటులోనే స్ప్రే చేయడం, వాతావరణ హెచ్చరికలు, నేల ఆకు తేమ సమాచారం, ఆయిల్ పామ్ లో ప్రతి చెట్టు కు రియల్ టైం సమాచారం ఇస్తుందన్నారు. ఈ యాప్ ద్వారా 60 కు పైగా పంటలను (పత్తి, మొక్క జొన్న, వరి, మిరప, కూరగాయలు, ఆయిల్ పామ్ మరియు ఇంకా ఎన్నో రకమైన పంటలు) పరీక్షించించే విధంగా అవకాశం ఉంది. ఈ యాప్ ప్రస్తుతం ఆండ్రాయిడ్ కృషి వికాస్ వెబ్ సైట్లో అందుబాటులో ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, ఇలాంటి యాప్ ల వినియోగించడం వలన రైతుల విలువైన సమయం ఆదా అవడంతో పాటు, రైతులు తమ పంటలకు ఖచ్చితమైన నివారణ చర్యలు తీసుకునే వీలుకలుగుతుందని అభిప్రాయపడ్డారు. రైతులందరు ఈ టెక్నాలజీని వినియోగించుకోవాలని కోరారు. అంతేకాకుండా ఇక్రిశాట్ వారితో సమన్వయం చేసుకొంటూ ఈ సంస్థ వారికి సూచించారు.

# కార్పొరేటర్, అధికారులతో సమీక్ష సమావేశం

**ఉప్పల్ -నవభూమి:** రానున్న బోనాల పండుగలు వరుసగా వచ్చే పండుగల దృష్ట్యా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్, ఆంజనేయులు, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శానిటేషన్, హైడ్రా, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ మరియు రాంకీ సిబ్బంది ముఖ్య అంశాలపై చర్చించారు. ముఖ్యంగా డివిజన్‌లో నెలకొన్న శానిటేషన్ సమస్యలపై సమగ్రంగా చర్చ జరిగింది. హార్టికల్చర్ ఎలక్ట్రికల్ విభాగాల మధ్య సమన్వయ లోపం ఉన్న విషయాన్ని గుర్తించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాన్సూన్ తరవాత కొత్తగా ఏర్పాటైన హైడ్రా టీమ్ విధి విధానాలపై చర్చ జరిగింది. బోనాల సందర్భంగా, ప్రత్యేకించి ఆషాఢ మాసం నేపథ్యంలో వ్యాధుల వ్యాప్తి నివారణకు అవసరమైన జాగ్రత్తలపై డిప్యూటీ కమిషనర్ స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. ప్రతి ఒక్క ఎస్ఎఫ్ఐ జవాన్ తన విధులను క్రమబద్ధంగా నిర్వహించాలనీ, కట్టుబాటు లేకపోతే తక్షణమే చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. అలాగే ఎలక్ట్రికల్, హార్టికల్చర్ శాఖల మధ్య సమన్వయంతో పని జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు, ఈ సమావేశంలో శానిటేషన్ డీఈ చందన, రామంతపూర్ ఎలక్ట్రికల్ ఏఈ లావణ్య, హార్టికల్చర్ ఏఈ శ్రీనివాస చారి, హైడ్రా ఇంచార్జ్ వీరేంద్ర కుమార్, రాంకీ సూపర్వైజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల శాశ్వత పరిష్కారానికి చర్యలు

- కైదమ్మ కుంట సుందరీకరణ పనుల పరిశీలన
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 5:** హఫీజ్ పేట డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను ఇరిగేషన్, రెవెన్యూ, జలమండలి అధికారులతో కలిసి పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు అభివృద్ధి పనులు



వర్షాకాలంలోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగిందని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలియచేసారు. చెరువు సుందరీకరణలో భాగంగా కట్టను పటిష్టం చేయడం, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, వాకింగ్ ట్రాక్, చెరువు చుట్టూ కంచె వంటి పనులు చేపడుతామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ నళిని, ఏఈ పావని, శేరిలింగంపల్లి మండల సర్వేయర్ పి.జగదీష్, జలమండలి మేనేజర్ శ్రీహరి, సిఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య, రాము, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ స్టేట్ ఉమెన్ సేఫ్టీ వింగ్ సూపరిండెంట్ చేతులను కలిసిన సామాజిక కార్యకర్త గనుమల జ్ఞానేశ్వర్




**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూలై 5:** తెలంగాణ రాష్ట్ర ఉమన్ సేఫ్టీ వింగ్ సూపరింటెండెంటు ఆఫ్ పోలీస్, ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, కాలమిస్ట్, సామాజిక నిబద్ధత కలిగిన అధికారి డాక్టర్ ఎం చేతన ఐపీఎస్ అధికారినిని మర్యాద పూర్వకంగా కలిసి, అభినందనలు తెలియచేసిన సామాజిక ఉద్యమ నాయకులు గనుమల జ్ఞానేశ్వర్, సీనియర్ జర్నలిస్ట్ విజయశేఖర్ బుర్రా

## శ్రీ బాలాజీ వెంకటేశ్వర దేవాలయంలో అన్నదానం



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 5:** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుభ శనివారం స్వామివారికి ప్రత్యేక అర్చనలు పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రతి శనివారం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఈరోజు అనగా శనివారం ఆదిమూలం హరినాథ్ వైశ్య కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కు సహకరించారు ఈ కార్యక్రమంలోబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైన్చుర్ వెంకట్ రెడ్డి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## పేద విద్యార్థినికి ఆర్థిక అందించిన హార్ట్ టూ హెల్ప్




**కుత్బుల్లాపూర్ – జూలై 5:(నవభూమి ప్రతినిధి)** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో శనివారం దాత జి. లక్ష్మి అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ వారు తను పుట్టిన రోజు సందర్భంగా జగదిరిగుట్టకు చెందిన శేఖర్ అనారోగ్య కారణంగా కుటుంబ పెద్ద చనిపోవడంతో తల్లి రాధా హాస్పిటల్లో సెక్యూరిటీగా పనిచేస్తూ ఇద్దరూ కుమార్తెలను చదివేస్తూరు తుడి లిఖిత ఎంఎల్ ఆర్ఐటి ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ డేటా సైన్స్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్నా సంవత్సరానికి 2 లక్షల ఖర్చు అవుతుంది వాళ్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి మాకు వివరించడంతో మేము స్పందించి దాతలు సహకారంతో విద్యార్థినికి రు. 5000 ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు.జీ. లక్ష్మీ గత 15 సంవత్సరాలుగా తన పుట్టినరోజు సందర్భంగా ఎంతో మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంతో, స్టడీ మెటీరియల్ పాటు అనాథాశ్ర మాలకు చేయూతను అందించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ , సోమ నరసమ్మలు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్: పరమేశ్వర్ రెడ్డి

- వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు బాబూ
- హబ్సిగూడలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ



**ఉప్పల్ –నవభూమి:** దార్శనికుడు,దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. హబ్సిగూడ చౌరస్తాలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ బాబూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామంతో పాటు,తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు.ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజా ప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. అంతటి మహనీయుని విగ్రహం ఆవిష్కరణలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. అనంతరం జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . ఈకార్యక్రమం లో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి,అంబేద్కర్ సంఘం నాయకులు చింతల బాబు,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు హెచ్ ఆర్.మోహన్, డివిజన్ ప్రధాన–కార్యదర్శి ధర్మేంద్ర, నాయక్(ధర్మా), హబ్సిగూడా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, రాజన్న, ధర్మారాజు, రాజు,సాయి కిరణ్, విశాల్, ఎండి. జవీధ సాయి, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల సమ్మేళనానికి కూకట్‌పల్లి నుండి విశేష స్పందన

- సభ విజయవంతానికి మద్దతుగా హాజరైన ప్రతి ఒక్క నాయకుడికి ధన్యవాదాలు
- కూకట్‌పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షులు



**కూకట్‌పల్లి, జూలై 5, (నవభూమి ప్రతినిధి):** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో లాల్‌బహదూర్ స్టేడియంలో నిర్వహించిన గ్రామ అధ్యక్షుల సమ్మేళన సభకు రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ మహాసభకు పిసిసి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి డివిజన్ నుండి విశేషంగా కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల రమేష్ స్పందిస్తూ, జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో పనిచేస్తున్న నాయకులకు ప్రాతినిధ్యంగా ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనంలో మా డివిజన్ నుండి హాజరైన ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, యువనేత, కార్యకర్త కు హృదయపూర్వకంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ పట్ల మనకున్న నిబద్ధత, సమర్పణకు ఈ సమ్మేళనంలో చూపిన భాగస్వామ్యం నిదర్శనంగా నిలిచిందన్నారు. ఇది రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇక సభలో రాష్ట్రపతి రాహుల్ గాంధీ నైతికతను, ప్రజలతో నడవాల్సిన విధానాన్ని, కొత్త భారత్ కోసం కాంగ్రెస్ దిశానిర్దేశాన్ని నేరుగా గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లేందుకు నాయకులంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పార్టీలో కొత్త ఉత్సాహం నింపిందని మేకల రమేష్ అభిప్రాయపడ్డారు.

# వేధింపులు భరించలేక భర్తను హత్య చేసిన భార్య



**కుత్బుల్లాపూర్ – జూలై 5:(నవభూమి ప్రతినిధి)** వేధింపులు భరించలేక భార్య భర్తను హత్య చేసి సహజ మరణంగా చిత్రీకరించేందుకు యత్నించి పోలీసులకు పట్టుబడిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్జిల్లాామకృష్ణయ్యపల్లి గ్రామానికి చెందిన అంజిలప్ప, 2014 సంవత్సరంలో రాధ అనే మహిళని వివాహం చేసుకోగా వీరికిద్దరు పిల్లలు. భార్యాభర్తలు ఇరువురు జీవనోపాధి నిమిత్తం హైదరాబాద్, ముంబైలలో కూలి పని చేస్తూ ఉండేవారు. గత కొద్ది నెలల క్రితం దంపతులు బాచుపల్లిలోని ప్రతీక్ కన్స్ట్రక్షన్స్ వారు నిర్వహిస్తున్న నిర్మాణంలో కూలీలుగా చేరారు. కాగా అంజిలప్ప నిత్యం మద్యం సేవించి అనుమానంతో భార్యను వేధిస్తూ ఉండేవాడు ఆ వేధింపులు తాళలేని రాధ, గత నెల 22వ తేదీన రాత్రి అంజిలప్ప మద్యం మత్తులో పడి ఉండగా గొంతు నిలిమి హత్య చేసింది. 23వ తేదీ ఉదయం తన భర్త సహజంగానే మరణించాడని తాను పనిచేస్తున్న చోట కార్మికుల నమ్మించి అంత్యక్రియలు నిమిత్తం అంజిలప్ప స్వగ్రామానికి తరలించింది. స్వగ్రామంలో అంజిలప్ప గొంతుపై చారలు ఉండటంతో అతని సోదరుడు అనుమానంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసుకున్న పోలీసులు శవ పరీక్ష నిర్వహించి అంజిలప్పను హత్య చేసినట్లుగా గుర్తించి ఎఫ్ఐఆర్ ను బాచుపల్లి పోలీసులకు బదిలీ చేయడం జరిగింది. బాచుపల్లి పోలీసులు రాధను అదుపులోకి తీసుకొని విచారించటంతో ఆమె తాను చేసిన నేరాన్ని అంగీకరించగా, పోలీసులు కోర్టులో అమైను హాజరు పరిచి రిమాండుకు తరలించినట్లు బాచుపల్లి సీఐ ఉపేందర్ తెలిపారు.

## భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు





**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఎన్.రామచంద్ర రావు పార్టీ పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఈరోజు చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం నందు అమ్మవారిని దర్శించుకొని తదనంతరం అమరవీరుల స్థూపం దగ్గర అమరవీలకు నివాళులు అర్పించి నాంపల్లి బిజెపి పార్టీ ఆఫీస్ వరకు జరిగిన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ ,శంకర్, మంజునాథ్ ,శ్రీనివాస్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జై స్వరాజ్ పార్టీ ఏలూరు జిల్లా లీగల్ సెల్ ఇంఛార్జిగా పేరబత్తిని చిన్మయి నియామకం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాకు జై స్వరాజ్ పార్టీ లీగల్ సెల్ ఇంఛార్జిగా పేరబత్తిని చిన్మయిని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ శనివారం నియమించారు. సీనియర్ న్యాయవాది అయిన చిన్మయి ఏలూరు వాస్తవ్యుడు. ఈ సందర్భంగా చిన్మయి మాట్లాడుతూ జిల్లాలో జై స్వరాజ్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తనకు జిల్లా లీగల్ సెల్ బాధ్యతలు అప్పగించిన జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ, జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ వారణాసి మురళి కృష్ణతో పాటు పార్టీలోని ఇతర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## డబీర్‌పురాలో మొహర్రం సందర్బంగా బీబీ కా ఆలం సందర్శించిన మంత్రులు

**హైదరాబాద్, జూలై 5 (నవభూమి):** మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలోని డబీర్‌పురా లో ఉన్న బీబీ కా ఆలం ను రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రులు బీబీకా ఆలం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంత్రుల వెంట ఎమ్మెల్సీలు అమీర్ అలీఖాన్, ఎఫండీ, తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మాతుల్లా హుస్సేనీ, ఇతర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

**మొహర్రం ఉత్సవాలకు చారిత్రక ప్రాధాన్యం**

వందల సంవత్సరాల అనవాయితీగా వస్తున్న బీబీకా ఆలం ఊరేగింపు తెలంగాణ లో ముస్లిం మైనారిటీల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. మంత్రులు ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై, సమాజ సౌభ్రాతృత్వానికి పెద్దపీట వేసే ఈ దినోత్సవం శాంతి, ఐక్యతకు ప్రతిబింబమవ్వాలని ఆకాంక్షించారు.

**ప్రభుత్వం తరపున సమగ్ర ఏర్పాట్లు**

తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మరియు మంత్రులు మొహర్రం పర్వదినాన్ని గౌరవిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు

## లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

■ అధికారులను ఆదేశించిన, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల అభివృద్ధిపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హౌసింగ్ కార్పొరేషన్ మున్సిపల్ శాఖతోపాటు వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ.మౌలిక వసతుల కల్పనలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద మంజీరా నీటి సౌకర్యం, సివరాజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, లిఫ్ట్ ల నిర్వహణతో పాటు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. కరెంట్ మీటర్లను జిహెచ్ఎంసి పేరు మీద కాకుండా లబ్ధిదారుల పేరుకు మార్చి బిల్లును ఇవ్వాలి. పారిశుద్ధ నిర్వాహణలో భాగంగా చెత్త సేకరణను చేపట్టి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశుభ్రంగా ఉంచాలి. ఎమర్జెన్సీ సమయంలో అందరికీ ఉపయోగపడే విధంగా ఆరోగ్య కేంద్రంతో పాటు మహిళ, శిశు, గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే అంగన్వాడి సెంటర్లను ఏర్పాటు చేయాలి. దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి.ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమీషనర్లు సాబేర్ అలీ, వెంకటేష్ నాయక్, హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ రవీందర్, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ ప్రజాప్రతినిధులు బాలాజీ నాయక్, జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్, సునీల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట డివిజన్లోని పలువురు నాయకులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట డివిజన్ లోని పలువురు నాయకులను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరామర్శించి ఓదారుస్తూ తమ ప్రగాఢ సానుభూతినివ్యక్తపరుస్తూమనోధైర్యాన్ని తెలియజేశారు. అంజయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ గుప్తా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని వారి నివాసంలో కోలుకుంటుండగా ఈరోజు ఉదయం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వారి నివాసంలో శంకర్ గుప్తా గారిని పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్ గుప్తా త్వరగా కోలుకొని ప్రజా సేవలో తిరిగి ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. గజ్జి ఉపేందర్ గుప్తా కుమారుడు గజ్జి సాయి గత నెల 7వ తేదీన ఇంట్లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కు గురై మృతిచెందారు. ఈ సందర్భంగా ఈరోజు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మృతుడు గజ్జి సాయి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ పరామర్శలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరీ దేవస్థానం ఫౌండర్ ఛైర్మన్ రేగూరి ప్రవీణ్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం సభ్యులు యాదె నరేందర్ గుప్తా, అంగడి సత్యనారాయణ, పులిగిల్ల నర్సింహులు, పార్శి ప్రకాష్ గుప్తా, తేరాల శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## గాంధీభవన్ ముఖాముఖి కార్యక్రమానికి స్పందన

■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎల్ఓసితో క్యాన్సర్ నుంచి బయటపడిన మహిళ

■ కృతజ్ఞతలు తెలిపిన భర్త రామకృష్ణ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు కు చెందిన రామకృష్ణ హైదరాబాద్ నగరంలో మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా ఆయన శ్రీమతి క్యాన్సర్ లంప్ తో బాధపడుతున్నట్లు గుర్తించి ఓ ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో చేర్పించారు. కొంతకాలం చికిత్స అనంతరం వారు వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి. ఈ సమయంలో గాంధీభవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం జరుగుతుందని తెలుసుకొని రామకృష్ణ కుమారుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును కలిసి లిఖితపూర్వకంగా తన తల్లిదండ్రుల ఆవేదనను వివరించారు. చలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెను వెంటనే ఇచ్చి రామకృష్ణ శ్రీమతికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సహాయం ఎక్కడ ఆగకుండా ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేసి చెప్పాలని తన సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎల్ ఓ సితో రామకృష్ణ తన భార్యకు 5 సార్లు కీమో థెరపీ చేయించ గలిగారు. కీమో అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించగా రామకృష్ణ శ్రీమతి క్యాన్సర్ మహమ్మారి నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు వైద్యులు నిర్ధారించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించడంతో తన కుటుంబం నిలబడిందని, శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రామకృష్ణ డిప్యూటీ సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. క్యాన్సర్ ను విజయవంతంగా జయించిన ఆ కుటుంబానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలియజేశారు.

# రాయల్ ఎన్‌క్లేవ్‌లో రోడ్ల సమస్యలు పరిష్కరించడానికి కృషి: కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 5:** రాయల్ ఎన్‌క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ,కాలనీలోని రోడ్ నంబర్-7 వద్ద సరైన డ్రైనేజీ వ్యవస్థ సిసి రోడ్డు ఆధునికరణకు నిధులు మంజూరు చేయడా నికి కృషి చేయాలని శనివారం కార్పొరేటర్ రాజు జితేంద్ర నాథ్ అభ్యర్థించారు. సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల నివాసితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు వివరించారు. నిజమైన అవసరాన్ని గుర్తించి, నివాసితుల ప్రయోజనం కోసం వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి అవసరమైన ప్రయత్నాలు చేస్తామని రాజు జితేంద్రనాథ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అనిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అబ్దుల్ సుకూర్, వివి రెడ్డి, పాండే రంగాచారి, రాణి, శారద, కరిష్మా, రవళిక మొదలైన వారు ఉన్నారు.

# రూ.కోటి ఆశచూపి.. రూ.50లక్షలతో ఉడాయించారు

## టాస్క్ ఫోర్స్ పోలీసులమని చెప్పి ట్రస్ట్ నిర్వాహకుడికి టోకరా

**మలక్‌పేట-నవభూమి:** గుర్తుతెలియని వ్యక్తులు టాస్క్‌ఫోర్స్ పోలీసులమని చెప్పి రూ.50 లక్షలతో ఉడాయించారు. ఈ సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్ కథనం ప్రకారం.. మంచిర్యాలకు చెందిన విజయకుమార్ సేవారత్ పేరుతో ట్రస్ట్ నిర్వహిస్తున్నారు. అతని వద్దకు వచ్చిన నరేందర్, శ్రీకాంత్‌లు తాము ఓ కంపెనీకి చెందిన ప్రతినిధులమని చెప్పి, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రూ. కోటి ఫండ్ మీ అకౌంట్లో జమ చేస్తామని, అందుకు ముందుగా రూ. 50 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని.. డబ్బులు తీసుకోవడానికి సోను, నవీన్‌లను పంపిస్తామని చెప్పారు.శుక్రవారం రాత్రి విజయ్‌కుమార్.. ముసారాంబాగ్‌లో బంధువైన రామచంద్రయ్య ఇంట్లో సోను, నవీన్‌లతో సమావేశం అయ్యారు. రూ.50 లక్షల నగదును రెండు బ్యాగుల్లో ఉంచి విజయకుమార్ వారితో మాట్లాడుతున్నాడు. ఇంతలో అక్కడికి వచ్చిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు తాము టాస్క్‌ఫోర్స్ పోలీసులమని బెదిరించి.. రూ.50 లక్షల నగదుతో పాటు సోను, నవీన్ లను కూడా తీసుకుని వెళ్లారు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన విజయ్‌కుమార్.. శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కేసును దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నామని, కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని ఇన్‌స్పెక్టర్ నరేశ్ తెలిపారు.

క్రెడిట్ కార్డ్ పరిమితి పెంచుతామంటూ రూ.2లక్షలు స్వాహా హైదరాబాద్‌లోని షేక్‌పేటకు చెందిన 67ఏళ్ల వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు క్రెడిట్ కార్డు పరిధి పెంచుతామంటూ చెప్పి మోసం చేశారు. గత నెల 30న బాధితుడికి ఒక వ్యక్తి నుంచి వీడియో కాల్ వచ్చింది. క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచుతామని, హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ త్వరలో బాధితుడిని సంప్రదిస్తారని చెప్పారు.

# క్రెడిట్ కార్డ్ పరిమితి పెంచుతామంటూ రూ.2లక్షలు స్వాహా

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లోని షేక్‌పేటకు చెందిన 67ఏళ్ల వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు క్రెడిట్ కార్డు పరిధి పెంచుతామంటూ చెప్పి మోసం చేశారు. గత నెల 30న బాధితుడికి ఒక వ్యక్తి నుంచి వీడియో కాల్ వచ్చింది. క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచుతామని, హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ త్వరలో బాధితుడిని సంప్రదిస్తారని చెప్పారు. కాల్ మాట్లాడుతున్న సమయంలోనే బాధితుడి స్క్రీన్‌ను షేర్ చేయమని అడగడంతో పాటు తాను ఇచ్చిన లింక్‌ను క్లిక్‌చేయమని అడిగాడు.ఇదే సమయంలో అతని హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డుల వివరాలను, అడ్రస్ ప్రూఫ్‌తో నమోదు చేయాలని సూచించాడు. బాధితుడు క్రెడిట్‌కార్డు పరిమితిని రూ.2.5లక్షలకు పెంచుతామని చెప్పడంతో నమ్మిన బాధితుడు అతను సూచించిన విధంగా చేశాడు. మరో 24గంటల్లో ఫోన్‌పే ఖాతాలో ఈ పెరిగిన క్రెడిట్ లిమిట్ కనిపిస్తుందని చెప్పి నేరగాడు కాల్ కట్ చేశాడు.

# మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్ల నిర్మాణంపై మంత్రి సమీక్ష

## ■ సనత్‌నగర్, అల్వాల్, కొత్తపేట, వరంగల్ టిమ్స్ హాస్పిటల్స్ పనులు వేగవంతం చేయాలి మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, జూలై 5 (నవభూమి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్న సనత్‌నగర్, అల్వాల్, కొత్తపేట టిమ్స్ హాస్పిటల్స్, అలాగే వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల పురోగతిపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆరోగ్య శాఖ ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం, ఈ ఏడాది చివరికి హాస్పిటల్స్ ప్రారంభం కావాలన్న లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని, నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి ప్రగాఢంగా సమీక్ష నిర్వహించారు.



**మంత్రి దిశానిర్దేశాలు:**
పనులన్నీ నిర్దిష్ట టైమ్‌లైన్ ప్రకారం పూర్తి చేయాలి.
వైద్య సేవలు ప్రారంభించగానే అందుబాటులోకి రావాలంటే, డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది నియామకాన్ని ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సివిల్ వర్క్స్, ఎక్విప్‌మెంట్ కొనుగోలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అత్యాధునిక వైద్య సేవల కోసం ఆధునాతన మెడికల్ ఎక్విప్‌మెంట్ సమకూర్చాలని స్పష్టం చేశారు. ఎక్విప్‌మెంట్ ఎంపికలో వైద్య నిపుణులు, టెక్నికల్ ఎక్స్‌పర్టులు ఇచ్చే సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. సమన్వయంతో పని చేయాలి: అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు గరిష్టంగా లాభపడే విధంగా హాస్పిటల్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. సమయం మించకుండా పనులు పూర్తి చేసి, ఆ ఆసుపత్రులను నిర్దేశిత సమయానికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.

# 2025 రాష్ట్ర స్థాయి ప్రారంభ సమావేశం

## ■ తెలంగాణ అభివృద్ధికి మకుటాయమాన దశ: సీఎం రేవంత్ రెడ్డి








**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** జస్టిస్ సూర్య కాంత్, జడ్జి, సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ చైర్మన్, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఎన్ఎల్ఎస్ఎ) గౌరవ శ్రీ జస్టిస్ సుజోయ్ పాల్, యాక్టింగ్ చీఫ్ జస్టిస్, హైకోర్టు ఆఫ్ తెలంగాణ, హైకోర్టు, పోషకుడు-ఇన్-చీఫ్, స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయవ్యవస్థ గౌరవనీయమైన సభ్యులుసీనియర్ పోలీసు అధికారులు, మహిళలు %డ% చైల్డ్ డిపార్ట్మెంట్అధికారులు, న్యాయ సేవల నిపుణులు, యునిసెఫ్, పౌర సమాజం అభివృద్ధి భాగస్వాములు. ఈ రాష్ట్ర స్థాయి సమావేశానికి నేను మిమ్మల్ని స్వాగతిస్తున్నాను. థీమ్ - వాయిస్ లెస్ కోసం వాయిస్ - మన సమాజానికి చాలా ముఖ్యం. ఈ సమావేశాన్ని నిర్వహించినందుకు తెలంగాణ పోలీసులు ఇతర నిర్వాహకులను నేను అభినందిస్తున్నాను. మానవత్వానికి వ్యతిరేకంగా ఈ ఘోరమైన నేరంతో పోరాడటానికి మేము పిల్లల ప్రాణాలతో బయటపడిన వారిని మా చట్టపరమైన నైతిక చట్రం మధ్యలో ఉంచాలి. మేము మా పిల్లలను లైంగిక వేధింపుల నుండి, ఏ ఖర్చుతోనైనా అన్ని విధాలుగా రక్షించాలి. పిల్లలు మహిళల రక్షణకు నా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది. తెలంగాణ భరోసా ప్రాజెక్టులో 29 కేంద్రాలు ఉన్నాయి. ఇది స్నేహపూర్వక వాతావరణంలో పోలీసుల మద్దతు, న్యాయ సహాయం, వైద్య సహాయం మరియు కౌన్సెలింగ్‌ను అందిస్తుంది. హైదరాబాద్ భరోసా సెంటర్ నడుపుతున్న తెలంగాణ పిల్లల-స్నేహపూర్వక న్యాయస్థానాలకు మార్గదర్శకత్వం వహించింది. లక్ష్యం కేవలం వేగవంతమైన కేసు పారవేయడం మాత్రమే కాదు, మొత్తం పిల్లల రక్షణ అభివృద్ధి. పోక్సో చట్టం బాల్య న్యాయం చట్టం మా చట్టపరమైన చట్రంలో అత్యంత ప్రగతిశీల సాధనాలు. కానీ వారు సమస్యలతో వస్తారు

# మొదటి త్రైమాసికంలో నూరు శాతం బొగ్గు రవాణా సాధించిన సింగరేణి

## ■ సీఎండీ బలరామ్ హర్షం

**కొత్తగూడెం జూలై 5 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బొగ్గు రవాణాలో 100 శాతం, బొగ్గు ఉత్పత్తిలో 99 శాతం లక్ష్యాలను సాధించడం పై సీఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటించారు.
ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు బొగ్గు రవాణా లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 103 శాతం తో కంపెనీ 166 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. అలాగే బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 99 శాతం తో కంపెనీ 159.9 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి సాధించింది.

# అధ్యయనానికి అడ్డుకట్టలు లేవు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

- మంత్రి నా శాఖల్లో ఉన్న అధికారులతో అన్ని అంశాలపై సమాచారం తీసుకుంటున్నాను: అడ్లూరి లక్ష్మణ్,
- ఏప్రిల్ 2025 వరకు ఉన్న అన్ని హాస్టల్ బిల్లులు క్లియర్
- గురుకుల విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలు, షూస్ టెండర్ల ప్రక్రియ త్వరలోనే

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** ఏప్రిల్ 2025 వరకు ఉన్న అన్ని రెసిడెన్షియల్, హాస్టల్స్ పెండింగ్ బిల్లలను క్లియర్ చేశాము విద్యార్థులకు యూనిఫామ్స్, బుక్స్, షూస్ లకు సంబంధించింది త్వరలోనే టెండర్లు గత పదేళ్లపాటు అధికారంలో ఉన్న వారు చేసినట్లుగా మేము చేయడం లేదు డైట్, రెంటల్ తో సహా అన్ని బకాయిలను క్లియర్ చేశాము అన్ని ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో 25 శాతం సీట్లు , ఎస్సీ ఎస్టీలకు సీట్లు ఇవ్వాలి ప్రతీ నెల హాస్టల్ బిల్డింగ్స్ అద్దె చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిని కోరాను దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతీ నియోజకవర్గంలో 2- 3 ఏండ్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభిస్తాము డైట్, కాస్మోటిక్ చార్జెస్ పెంచిన మొత్తమే చెల్లిస్తున్నాము సంక్షేమ, గురుకుల పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాము రాబోయే రోజుల్లో విద్యార్థులకు యూనిఫామ్స్ విషయంలో ఆలస్యం జరగకుండా చూస్తాము గురుకులాల్లో ఆత్మహత్యలు జరగడానికి అనేక కారణాలున్నాయి సోషల్ మీడియా , కుటుంబంలో పరిస్థితులు ఉన్నాయి.. వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాము.

## మెరుగుపడిన కేసీఆర్ ఆరోగ్యం

**హైదరాబాద్-నవభూమి:** తీవ్ర జ్వరంతో అస్వస్థతకు గురై యశోద ఆసుపత్రిలో చేరిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్యం మెరుగుపడింది. శనివారం ఉదయం 11.30 గంటలకు ఆయన ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో ఉన్న తన నివాసానికి వెళ్లారు. ఆ సమయంలో కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ, బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, సంతోష్ రావు ఉన్నారు. అంతకుముందు ఎమ్మెల్సీ కవిత ఆస్పత్రికి వచ్చి.. కేసీఆర్ ఆరోగ్యం గురించి వాకబు చేశారు.వారం పాటు విశ్రాంతి తీసుకున్న తర్వాత కేసీఆర్‌కు మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని వైద్యులు తెలిపినట్లు సమాచారం. కేసీఆర్ ఈ నెల 3వ తేదీన యశోద ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. రక్తంలో షుగర్ నిల్వలు అధికంగా ఉన్నాయని, సోడియం తక్కువగా ఉందని పరీక్షల్లో తేలటంతో వైద్యులు ఆయనకు చికిత్స అందించారు.

# బాజీరావు పేష్వా విగ్రహ ఆవిష్కరణ, 'వికాస్ భీ, విరాసత్ భీ' దార్శనికతకు ప్రతీక

### ఆపరేషన్ సింధూర్ ప్రధాని మోడీ సంకల్ప సిద్ధికి నిదర్శనం: అమిత్ షా



**హైదరాబాద్, 05 జూలై (నవభూమి):** పూణేలోని జాతీయ రక్షణ అకాడమీ (ఎన్డిఏ)లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రఖ్యాత మరాఠా సేనాధిపతి శ్రీమంత్ బాజీరావు పేష్వా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం భారత సైనిక, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించే మోడీ ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, "ఆపరేషన్ సిందూర్" భారత్ యొక్క వ్యూహాత్మక స్పష్టతకు, స్వరాజ్యాన్ని కాపాడాలనే సంకల్పానికి నిదర్శనమని అన్నారు. బాజీరావు పేష్వా జీవితం భారత సైనిక చరిత్రలో అపూర్వమైన ధైర్యం, వ్యూహాత్మక నేతృత్వానికి మారుపేరు అని పేర్కొన్నారు.ప్రధానమంత్రి మోడీ దార్శనికత 'వికాస్ భీ, విరాసత్ భీ' ఆధునికతతోపాటు సంప్రదాయానికి విలువనిస్తుందని, యువ సైనికులకు చరిత్ర పట్ల గౌరవం కలిగించేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రేరణాత్మకమని అమిత్ షా స్పష్టంచేశారు.బాజీరావు 41 యుద్ధాలలో ఓటమి లేకుండా గెలుపొందిన సైనిక నాయకుడు. ఆయన విగ్రహం ఎన్డిఏలో ఉండటం యువాధికారులకు శక్తి, స్ఫూర్తి కలిగించడంతో పాటు, దేశ సేవలో సంస్కృతీ గౌరవం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది.

## వారాహి అమ్మవారి ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న, బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట వారాహి అమ్మవారు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి హి అ జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ గారులి ఈ కార్యక్రమంలో మురలీకృష్ణ ,మంజునాథ్, గణేష్, శంకర్, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి టిజే వెంకటేష్‌కు స్వాగతం పలికిన మాల్లారెడ్డి యునివర్సిటీ మల్లారెడ్డి

**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు టీ జె వెంకటేష్ మల్లారెడ్డి యూనివర్సిటీ విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి వారితో కలిసి యూనివర్సిటీని సందర్శించడం జరిగింది



## తెలంగాణ మాల సంఘాల

# జెఏసి చైర్మన్‌గా మాందాల భాస్కర్ ఏకగ్రీవ ఎన్నిక





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూలై 5:** తెలంగాణ స్టూడెంట్ జెఎసి, ఒయు జెఎసి చైర్మన్, మాల యూత్ ఫెడరేషన్ చైర్మన్ గా తెలంగాణలోని మాల, మాల అనుబంధం కులాల సంఘాల నాయకులు మందాల భాస్కర్ ను ఎన్నుకున్నారు . ఉస్మానియా క్యాంపస్లో జరిగిన సమావేశంలో మాల మాల అనుబంద కులాల నాయకులు ఓయూ విద్యార్థి సంఘాల నాయకుడు, హంస ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసిన మందాల భాస్కర్ ను భవిష్యత్తులో ఉద్యమ నాయకునిగా ఎన్నుకున్నారు.

పి వి రావు మాల మహానాడు అధ్యక్షులు చెరుకు రామచందర్, మాల మానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, జై తెలంగాణ మాల మహానాడు అధ్యక్షులు కనకరాజు, మాలల ఐక్యవేదిక అధ్యక్షులు బీర బాల కిషన్,మ, తెలంగాణ మాల మహానాడు అధ్యక్షులు మంత్రి నరసింహ, అంబేద్కర్ సాధన సమితి అధ్యక్షులు సక్కి గంగాధర్, భీమ్ జన సమితి అధ్యక్షులు భీమ్ సేన, మాల మాల ఉపకులాల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు దాసరి భాస్కర్, మాల స్టూడెంట్ జెఎసి చైర్మన్ మాదాసి రాహుల్, ఎస్ సి, ఎస్ టి ఐక్యవేదిక చైర్మన్ నాన్, మాల మహానాడు అధ్యక్షులు చిక్కుడు గుండాలు కలిసి తెలంగాణ మాల సంఘాల జెఏసి చైర్మన్ మందాల భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ పాటించకుండా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని చేసింది. అలాగే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టంలో, రోస్టర్ విధానంలో మాలలకు జరిగిన అన్యాయం మీద భవిష్యత్తులో పోరాటం ఉంటుందని మాల మాల అనుబంద కులాల జేఏసీ తీర్మానం చేసింది. తెలంగాణ ఎస్సీ ఉద్యోగులలో 46 వేల మంది మాదిగలు ఉంటే, 36 వేల మంది మాల ఉద్యోగులు ఉన్నారు. 36 వేల మాల ఉద్యోగులలో 15 వేల మంది ఆంధ్ర ప్రాంతానికి చెందిన మాల ఉద్యోగులే ఉన్నారు. దీనిని బట్టి చూస్తే తెలంగాణ మాలలకు ఎస్సీ వర్గీకరణలో, రోస్టర్ విధానంలో తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పవచ్చు. కాబట్టి తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ, మీద రోస్టర్ విధానం మీద పునరాలోచన చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. పునరాలోచన చేయకుంటే భవిష్యత్తులో మరో ఉద్యమం జరగక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. అలాగే మాల, మాల అనుబంద కులాల అభివృద్ధి కోసం, రాజ్యాంగ ఫలాల కోసం, ఆర్థిక, రాజకీయ వాటాల కోసం నిరంతరం జేఏసీ పోరాటం చేస్తుందని సూచించారు.

# జూలై 9న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

- మున్సిపల్ కార్మిక సంఘాల జెఏసి

**ఖమ్మం నవభూమి జూలై 5:** మోడీ ప్రభుత్వం దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా జూలై 9 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని శనివారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్యాణం వెంకటేశ్వర్లు, తుమ్మా విష్ణువర్ధన్, ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోట రామాంజనేయులు, గాదె లక్ష్మీనారాయణ, ఎఏ.ఐ.టి.యూ.సీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, ఏ.ఐ.టి.యూ.సీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, టి.యు.సి.ఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య, బి.ఆర్.టి.యు జిల్లా నాయకులు యం.డి.వై.పాషా, ఐ.ఎన్.టి.యు.సి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు యం. జయరాజు మాట్లాడుతూ. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. మోడీ పాలనలో గత 10 ఏళ్ళుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్లను తెచ్చారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు మోడీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివిధ రంగాల్లో కార్మికుల హక్కుల కోసం వారికి అండగా నిలిచేందుకు యూనియన్లు పెట్టుకునే హక్కును బిజెపి ప్రభుత్వం నిరాకరిస్తుందని కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు రూ. 26,000/-లు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారని విమర్శించారు. కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే జులై 9న జరిగే సమ్మెను మున్సిపల్ కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జినక శ్రీను, నగర కార్యదర్శి దొడ్డ నర్సింహారావు, రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు నగర నాయకులు తూరిగంటి వెంకటేశ్వర్లు, ఏ.ఐ.టి.యు.సి నగర నాయకులు బి.ఆర్.టి.యు నగర నాయకులు సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో ఘనంగా జగన్నాథ రథయాత్ర





**మేడ్చల్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)-** శ్రీ కృష్ణ పరమాత్ముడి నామస్మరణతో మేడ్చల్ పులకరించింది. జగన్నాథ రథయాత్ర ఆద్యంతం ఆధ్యాత్మికతను ద్విగుణీకృతం చేసింది.మేడ్చల్ లోని రాయల్ ఫంక్షన్ హాల్, బాలాజీ నగర్, ఉమా నగర్,జాతీయ రహదారి నుండి ప్రధాన వీధుల గుండా శనివారం జగన్నాథ రథయాత్ర కన్నుల పండువగా సాగింది. హరే కృష్ణ.. హరే రామ భజనలు,నృత్యాలతో భక్తులు పారవశ్యం చెందారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరే క్రిష్ణ సేవ సమాజ్ ఆధ్వర్యంలో 6 వ సారి ఈ యొక్క రథ యాత్రన సాగుతోందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హరే క్రిష్ణ సేవ సమాజ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారంనిర్వహించేభగవద్గీత,భాగవతం, భగవంతుని కీర్తన తో పాటు మహా ప్రసాదం అందచేస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు

# రాష్ట్ర జెన్ కో నూతన డైరెక్టర్‌గా పిల్లి బాలరాజ్ పదవీబాధ్యతలు

## శుభాకాంక్షలు తెలిపిన అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



**కూకట్‌పల్లి, జూలై 05, (నవభూమి ప్రతినిధి):** తెలంగాణా రాష్ట్ర జెన్ కో డైరెక్టర్ గా నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన పిల్లి బాలరాజ్ ను శనివారం అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నగరంలో ఉన్న జెన్ కో కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా తో సత్కరించి పూల భోకే ను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ దళిత నాయకులు ఆర్.పి.ఐ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ పద్మారావు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు, రాష్ట్ర కార్యదర్శులు ప్రభుదాస్, అప్పలరాజు, పుణ్య భాను ప్రకాష్, రాందేవ్, మోహనకృష్ణా,జోసెఫ్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మాస్టర్ ప్లాన్ అమలులో కీలక ముందడుగు

- సచివాలయంలో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం
- ఆదివాసీ సంప్రదాయాలకు ప్రాధాన్యం, పూజారుల సలహాలతో అభివృద్ధి కార్యాచరణ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** సచివాలయంలో మేడారం మాస్టర్ ప్లాన్‌పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ వెంకట్రావు, ములుగు కలెక్టర్ దివాకర్ టిఎస్, సమ్మక్క సారలమ్మ జాతర పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, పూజారి సిద్ధ బోయిన అరుణ్ కుమార్, ఆర్కిటెక్టు మంత్రి సీతక్క రివ్యూ ప్రారంభం మేడారం మాస్టర్ ప్లాన్ పై అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం మేడారం ఆలయ ప్రాంగణాన్ని ఆదివాసుల ఆచార సంప్రదాయాలను మరింత చాటిచెప్పేలా తీర్చిదిద్దా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పూజారుల సలహా సూచనలతో మేడారంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి ఆదివాసీల విశ్వాసాలు, సమ్మక్క సారలమ్మల జీవిత గాథలను ప్రతిబింబించేలా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలి మేడారం మాస్టర్ ప్లాన్ లోనీ ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ఆదివాసీల సంప్రదాయాలు ఉట్టిపడాలి సమ్మక్క సారలమ్మల గద్దెలు, ఎంట్రెన్స్, క్యూలైన్ల డిజైన్ ను సిద్ధం చేసి సమ్మక్క సారలమ్మ పూజారుల కు అందజేయండి వారి ఆమోదం మేరకు సమ్మక్క సారలమ్మల గద్దెలను తీర్చిదిద్దాలి ఆదివాసీల ఆచారం ప్రకారం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులు వరుసలో ఉండేలా ఏర్పాట్లు చేయాలి గిరిజన సంక్షేమ సంస్కృతిక శాఖ పరిశోధన గ్రంథాల ఆధారంగా డిజైన్ చేయాలి సమ్మక్క సారలమ్మ జాతర, పూజారులు, ఆదివాసి గిరిజనుల పరిశోధకులతో, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో కోర్ కమిటీని ఏర్పాటు చేసి మేడారం మాస్టర్ ప్లాన్ అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తాం

భక్తుల సౌకర్యార్థం గతంలో మేడారాన్ని ఆధునికరించారు ఆసియా కెల్లా అతిపెద్ద ఆదివాసి జాతర అయిన మేడారం జాతరలకు అన్ని దేశాలు అన్ని ప్రాంతాల నుండి భక్తుల తరలివచ్చేలా ఏర్పాటు చేస్తాం భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉన్న అన్ని ఆటంకాలను అడ్డంకులను అధిగమిస్తాం జనవరిలో వచ్చే మేడారం జాతర వరకు మేడారం మాస్టర్ ప్లాన్ లోని ఫస్ట్ ఫేస్ ను పూర్తి చేస్తాము సచివాలయంలో మేడారం మాస్టర్ ప్లాన్ పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమిషనర్

వెంకట్రావు, ములుగు కలెక్టర్ దివాకర్ టిఎస్, సమ్మక్క సారలమ్మ జాతర పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, పూజారి సిద్ధ బోయిన అరుణ్ కుమార్, ఆర్కిటెక్టు మంత్రి సీతక్క రివ్యూ ప్రారంభంమేడారం మాస్టర్ ప్లాన్ పై అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం మేడారం ఆలయ ప్రాంగణాన్ని ఆదివాసుల ఆచార సంప్రదాయాలను మరింత చాటిచెప్పేలా తీర్చిదిద్దాలి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పూజారుల సలహా సూచనలతో మేడారంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి ఆదివాసీల విశ్వాసాలు, సమ్మక్క సారలమ్మల జీవిత గాథలను ప్రతిబింబించేలా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలి మేడారం మాస్టర్ ప్లాన్ లోనీ ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ఆదివాసీల సంప్రదాయాలు ఉట్టిపడాలి సమ్మక్క సారలమ్మల గద్దెలు, ఎంట్రెన్స్, క్యూలైన్ల డిజైన్ ను సిద్ధం చేసి సమ్మక్క సారలమ్మ పూజారుల కు అందజేయండి వారి ఆమోదం మేరకు సమ్మక్క సారలమ్మల గద్దెలను తీర్చిదిద్దాలి ఆదివాసీల ఆచారం ప్రకారం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులు వరుసలో ఉండేలా ఏర్పాట్లు చేయాలి గిరిజన సంక్షేమ సంస్కృతిక శాఖ పరిశోధన గ్రంథాల ఆధారంగా డిజైన్ చేయాలి సమ్మక్క సారలమ్మ జాతర, పూజారులు, ఆదివాసి గిరిజనుల పరిశోధకులతో, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో కోర్ కమిటీని ఏర్పాటు చేసి మేడారం మాస్టర్ ప్లాన్ అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తాం భక్తుల సౌకర్యార్థం గతంలో మేడారాన్ని ఆధునికరించారు ఆసియా కెల్లా అతిపెద్ద ఆదివాసి జాతర అయిన మేడారం జాతరలకు అన్ని దేశాలు అన్ని ప్రాంతాల నుండి భక్తుల తరలివచ్చేలా ఏర్పాటు చేస్తాం భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉన్న అన్ని ఆటంకాలను అడ్డంకులను అధిగమిస్తాం జనవరిలో వచ్చే మేడారం జాతర వరకు మేడారం మాస్టర్ ప్లాన్ లోని ఫస్ట్ ఫేస్ ను పూర్తి చేస్తాము

# ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనాధికారులు

- విఆర్‌వో, విఎవోలకు మరో అవకాశం
- రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి భేటీ







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5 :-** గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి ( జీపీవో) ను నియమిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకోసం గతంలో విఆర్‌వో ,విఎవో గా పనిచేసినవారికి జీపీవోలుగా అవకాశం కల్పించడానికి ప్రత్యేక పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో 3,454 మంది అర్హత సాధించారని తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు విఆర్‌వో, విఎవో లకు మరో అవకాశం కల్పించి ఇందుకు సంబంధించి అర్హత పరీక్ష త్వరలో నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ కార్యదర్శి డి ఎస్ లోకేష్ కుమార్‌తో కలిసి రెవెన్యూ సంఘాలతో సమావేశమై ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారిని నియమించడంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విఆర్‌వో విఎవో వ్యవస్థను రద్దు చేసి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందన్నారు.

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలను చేరువ చేయడానికి ప్రజా కోణంలో నిర్ణయాలు తీసుకొని గ్రామ పాలనా అధికారుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మీ అందరి సహకారంతో రెవెన్యూ సదస్సులు విజయవంతమయ్యాయని సంతృప్తి వ్యక్తం చేశారు. భూ భారతి ఫలితాలు ప్రతి పేదవాడికి చేరేలా చట్టం అమలుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. పదవులు శాశ్వతం కాదని పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న సంస్కరణలు విధాన పరమైన నిర్ణయాలు పదిమందికి మేలు జరిగేలా ఉండాలన్నారు. సమావేశంలో తెలంగాణ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, కె. గౌతమ్ కుమార్, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి. లచ్చిరెడ్డి, కె. రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రాములు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. రామ్‌రెడ్డి,వి. భిక్షం, ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు పి.రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు నిరంజన్, రాష్ట్ర నాయకులు రమణరెడ్డి , రామకృష్ణా రెడ్డి, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సిసిఎల్ఎ యూనిట్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆర్. రాంబాబు, క్రిష్ణచైతన్య, తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జి. ఉపేందర్ రావు. లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే వంతెన పనులు వేగవంతం చేయాలి

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి



**మేడ్చల్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కొండాపూర్ రైల్వే వంతెన నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్న సందర్భంగా ఘట్కేసర్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పడుతున్న బాధలను వారి ఆవేదనను గ్రహించి వారి ప్రయాణానికి సులువుగా ద్విచక్ర వాహనాలు కార్లు వెళ్లేటట్టు వంతెనకు ఇరువైపులా ఉన్న రోడ్డును స్వచ్ఛందంగా జెసిబి సహాయంతో చదును చేయించారు. ఐక్య కార్యచరణ కమిటీ చేస్తున్న కృషిని వారు చేస్తున్న పనిని ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రజలు తమ సంతోషాన్ని తెలియపరుస్తున్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా సులువుగా వాహనాలు వెళ్లేటట్టు చేసిన ఐక్య కార్యచరణ కమిటీ కి ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని రైల్వే వంతెన పనులు తొందర్లో పూర్తి అయ్యేటట్టు స్థలాలు ఇల్లు కోల్పోతున్న బాధితులకు తక్షణమే వారికి నష్టపరిహారం చెల్లించాలని. ప్రజలతో ఎన్నుకోబడ్డా ప్రజా ప్రతినిధులు తమ విధిని మర్చిపోకుండా ప్రజల సమస్యలను పరిష్కరించే దాకా విశ్రమించకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు బచ్చు నగేష్ కుమార్ గుప్తా ఎండి సిరాజ్ . మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్ . మాజీ ఎంపిటిసి మేకల నర్సింగరావు . ది కొండా రఘు . వేణు . తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని కలిసిన దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు, శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** ఉదయం మీడియా సమావేశంకు తెలంగాణ భవన్ చేరుకున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ తదితరులు

# విశ్వశాంతికి మూడేళ్లుగా బాసర ట్రిపుల్ ఐటీలో స్థానం, తాజాగా అర్షియాకు స్థానం

**సత్తుపల్లి, నవభూమి, జులై 5 :**పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా చదువుల తల్లి సరస్వతి దేవి నెలకొన్న బాసర ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించారు. ఈ హ్యాట్రిక్ విజయంతో పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తుంది. తాజాగా శుక్రవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో విశ్వశాంతి విద్యార్థిని ఎండి. అర్షియా ( ఎస్ఎస్సి 569 మార్కులు ) బాసర ట్రిపుల్ ఐటీ లో స్థానం సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు . గతవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో సైతం హర్షియకు స్థానం లభించడం విశేషమ న్నారు. ఈ సందర్భంగా శనివారం అర్షియాను విశ్వశాంతి ఉపాధ్యాయులు అభినందించారు.

# బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వహకులను అభినందిస్తున్నా ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది.లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది.బాలికల సంరక్షణ కోసం తెలంగాణ "భరోసా" ప్రాజెక్టును తీసుకొచ్చింది. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి.హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం.పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి.సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలి. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీలు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను.ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం.న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలి.

# సీఎం రేవంత్ ఆలోచనల వేగాన్ని అందుకోవాలి

- 2036 ఒలంపిక్స్ పతకాలే లక్ష్యంగా పనిచేయాలి
- క్రీడాభివృద్ధి కొరకు క్షేత్రస్థాయి పర్యటనలు
- క్రీడా శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** క్రీడలను శిఖర స్థాయికి చేర్చాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు క్రీడా శాఖ పనితనంలో కొత్తదనం కనిపించాలని రాష్ట్ర యువజన సర్వీసులో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు ఆయన సచివాలయంలోని తన చాంబర్లో క్రీడా శాఖ పై స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, గతంలో జరిగిన వైఫల్యాలను అలసత్వాన్ని పక్కనపెట్టి నూతన వొరవడితో క్రీడా శాఖ పనిదానంలో కొత్తదనం కనిపించాలని, సీఎం రేవంత్ ఆలోచనల మేరకు క్రీడా శాఖ పనితనం ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన సూచించారు. 2036 ఒలంపిక్స్ లో పతకాలు లక్ష్యంగా తెలంగాణ క్రీడా శాఖ పనిచేయాలని, చిత్తశుద్ధితో పనిచేస్తే లక్ష్యాన్ని సాధించడం సులభతరమైనే నని అన్నారు. లిక్షేత్రస్థాయి పర్యటనలు క్రీడారంగంలో సమూల మార్పు కొరకు కార్యాలయాల్లో కూర్చుంటే సాధ్యం కాదని కార్య క్షేత్రంలోకి వెళ్లాలని ఆయన అధికారులకు సూచించారు క్రీడా కార్యక్రమాల విజయవంతం కొరకు, క్రీడా శాఖ పని తీరు మెరుగుదల కోసం క్షేత్రస్థాయిలో పర్యటిస్తామని అదిలాబాద్ కరీంనగర్ తో పాటు ప్రతి అకాడమీ ని సందర్శించి విద్యార్థులతో కోచులతో విద్యార్థుల తల్లిదండ్రులతోచర్చిస్తామని తెలిపారు.

**క్రీడా రంగా నిష్ణాతులతో చర్చలు**

రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కొరకు క్రీడారంగా నిపుణులు నిష్ణాతులతో చర్చిస్తామని, మరి సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకెళ్తామని,

త్వరలో అన్ని క్రీడా సంఘాల ప్రతినిధులతో కోచులతో క్రీడారంగా నిపుణులతో విడివిడిగా సమావేశమై వారి ఆలోచనలను తీసుకొని క్రీడాభివృద్ధికి ముందుకెళ్తామన్నారు.

**పాఠశాల స్థాయి నుండి క్రీడల అభివృద్ధి**

క్రీడల అభివృద్ధి కొరకు క్రీడా శాఖ ఒకటే కృషి చేస్తే సరిపోపాఠశాల విద్యాశాఖ తో సమన్వయం చేసుకొని పాఠశాల స్థాయి నుండే క్రీడాకారులను గుర్తించాలని గురుకుల విద్యాలయల్లో ఉన్న మంచి ప్రతి గల క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యువజన అభివృద్ధి పర్యాటక మరియు క్రీడలు ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవి, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు ఇంజనీరింగ్ విభాగం ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు

# కూకట్‌పల్లి హాస్టల్లో జిహెచ్ఎంసి అధికారుల దాడులు

- ఫేక్ లైసెన్స్‌తో నడుస్తున్న ఆర్‌జిడబ్ల్యూ లేడీస్ హాస్టల్ సీజ్‌కు యత్నం





**కూకట్‌పల్లి, జూలై 5 (నవభూమి ప్రతినిధి):** హైదరాబాద్ నగరంలోని హాస్టల్‌లపై జిహెచ్ఎంసి అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. కూకట్‌పల్లిలో ట్రేడ్, ఫుడ్ లైసెన్సులు లేకుండా నడుస్తున్న హాస్టల్‌లపై శుక్రవారం ఉదయం ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఆర్జీవి లేడీస్ హాస్టల్‌ను నకిలీ ట్రేడ్ లైసెన్స్ ఆధారంగా నడుపుతున్నట్లు వెలుగులోకి రావడంతో జిహెచ్ఎంసి ఏఎంహెచ్ఓ కార్తీక్ నేతృత్వంలో అధికారులు సీజ్‌కు ప్రయత్నించారు. గతంలో సంబంధిత అధికారులు నాలుగు సార్లు నోటీసులు జారీ చేసినా హాస్టల్ యాజమాన్యం పట్టించుకోలేదు. ఇప్పటివరకు యాజమాన్యం నుంచి సరైన వివరణ రాకపోవడంతో శనివారం హాస్టల్‌ను సీజ్ చేయడానికి అధికారులు అక్కడికి చేరుకున్నారు. అయితే, హాస్టల్ ఖాళీ చేయాలని అధికారుల ఆదేశాన్ని విద్యార్థినులు వ్యతిరేకించారు. ఇక్కడే సదుపాయాలతో ఉన్నాము, ఎక్కడికీ వెళ్లలేము అంటూ విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరమైన అనుమతులు లేకుండా హాస్టల్ నడుపుతూ విద్యార్థినుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ, హైజిన్ వంటి అంశాలను సైతం పట్టించుకోకుండా హాస్టల్ నడుపుతున్న వ్యవహారంపై జిహెచ్ఎంసి మరిన్ని హాస్టళ్లపై కూడా దృష్టి పెట్టనుంది.

# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు డివైఎఫ్ఐ ఐద్వా. సంఘాల మద్దతు




**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** జులై 9వ. తారీకు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు భారతప్రజాతంత్ర యువజన సమాఖ్య .డివైఎఫ్ఐ. అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం.ఐద్వా.కుత్బుల్లాపూర్ మండల కమిటీలు సమ్మెకు పూర్తిగా మద్దతు ప్రకటిస్తుషాపూర్ నగర్ కార్యాలయంలో సమ్మె పోస్టర్ను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పసుల అంజయ్య. కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు. ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి మాట్లాడుతూ యువతీ యువకులు మహిళలు నిరుద్యోగులు అందరూ సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని జులై 9న సార్వత్రిక సమ్మెను మన ప్రాంతంలో కూడా జయప్రదం చేయాలని అన్నారు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని 8 గంటల పని విధానం ఉండాలని అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలని కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాల రద్దు వెనక్కి తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి ఎండి భాష యువజన సంఘం నాయకులు సాయికుమార్ బీరయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి )** విప్లవ జ్యోతి, మన్యం వీరుడు భారత స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి ఉత్సవాలను ప్రగతినగర్ క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో జూలై 4వ తేదీన ఘనంగా నిర్వహించారు. అల్లూరి స్ఫూర్తితో, భారతమాతకు సేవ చేస్తూ వారి ఆశయ బాటలో నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రగతినగర్ అల్లూరి సీతారామ రాజు సర్కిల్లోని ఆయన విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, స్వయంసేవకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అల్లూరికి జోహారులర్పించారు

# కొత్త అధ్యక్షుడు సారధ్యంలో అధికారం ఖాయం

### నంబూరి రామలింగేశ్వరరావు

**సత్తుపల్లి, నవభూమి, జూలై 5 :** తెలంగాణలో బిజెపి రాష్ట్ర కొత్త అధ్యక్షుడు సాధ్యంలో అధికారం ఖాయమని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామాలింగేశ్వరరావు అన్నారు. విద్యావంతుడు సీనియర్ అడ్వకేట్ విద్యాభ్యాసం నుంచి ఆర్ఎస్ఎస్ భావజాలంతో పెరిగి పార్టీలో కిందిస్థాయి నుంచి ఎదిగి నేడు రాష్ట్ర అధ్యక్షుడి పదవి అలంకరించిన రామచంద్ర రావు కు భారతీయ జనతా పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. దేశం మొత్తం మోడీ పాలనలో సంక్షేమ పథకాల అమలులో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికలు ఎప్పుడు జరిగినా భారతీయ జనతా పార్టీకి ఓటు వేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు నాయకత్వంలో పార్టీ ఇంకా అభివృద్ధి చెంచుతుందన్నారు. తెలంగాణలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు

# మహిళ సాధికారతలో తెలంగాణ రోల్ మోడల్

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 5:** మహిళా సాధికారతలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలవాలని, దేశం అంతా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి చూసేలా ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళా సంఘాలు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూలై 5: శనివారం ప్రజాభవంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ నుంచి రావాల్సిన అద్దె చెక్కులను అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలను మహారాణులుగా గౌరవించుకోవాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు లాభాలు ఆర్జించి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని బాగా ఎదగాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు. రాష్ట్ర విభజన అనంతరం 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలను గాలికి వదిలేసారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాలను ప్రారంభించి మహిళా సంఘాలను ప్రోత్సహించి వారితో ప్రత్యేకంగా వ్యాపారాలు చేయిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున లక్షలాదిమందితో సభ నిర్వహించి ఇప్పటికే రెండుసార్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశామని గుర్తు చేశారు. మరోసారి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఉత్సవంలా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీ లేని రుణాల ద్వారా లభించిన పెట్టుబడులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఏ ఏ వ్యాపారాలు చేయాలి అనే అంశంపై ఈనెల ఏడు నుంచి తొమ్మిది వరకు జిల్లా, మండల, గ్రామ శాఖ స్థాయిలో మహిళా సంఘాలు సమావేశమై చర్చించుకోవాలని వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం మహిళా సంఘాలకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాం, మొదటి దశలో కోటి రూపాయల అద్దెను ఈరోజు మహిళా సంఘాలకు ఆర్టీసీ ద్వారా అందజేయడం ఒక గొప్ప శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ నుంచి పెద్ద ఎత్తున రాబడులు మహిళా సంఘాలకు అందుతాయని, త్వరలోనే వాటిని ప్రకటిస్తామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో విద్యుత్ శాఖ మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని డిప్యూటీ సీఎం వివరించారు. మహిళా సంఘాల ద్వారా 1,000 మెగావాట్లకు తగ్గకుండా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతి దగ్గర క్యాంటీన్లు, పాఠశాలల మరమ్మత్తులు, విద్యార్థుల స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు తీసుకున్న వడ్డీ లేని రుణాలు ఎక్కడ పెట్టుబడి పెట్టాలి, ఎలాంటి వ్యాపారాలు చేయించాలి, మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువులను తిరిగి ప్రభుత్వమే కొనుగోలు చేసే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు అందులో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం, ప్రతి ఏటా 20 వేల కోట్లకు తగ్గకుండా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈనెల 10 నుంచి 16 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ప్రజలందరి సమక్షంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కేవలం వడ్డీ లేని రుణాలే కాదు బ్యాంకు లింకేజ్, లోన్ బీమా, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మనందరిదీ సమాజంలో కుటుంబ వ్యవస్థ ప్రధానమైనది ఆ వ్యవస్థను నడిపేది మహిళ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రం, ప్రజలు తలెత్తుకుని జీవించే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడుతుందని తెలిపారు.

# ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ విజయవంతం

- కూకట్‌పల్లి నుంచి 25 బస్సుల్లో 2వేల మంది తరలి వెళ్లిన కార్యకర్తలు
- నాయకత్వం వహించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్







**కూకట్‌పల్లి, జూలై 5 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడం, 2024 సార్వత్రిక ఎన్నికల విజయాన్ని నిలబెట్టుకోవడం లక్ష్యంగా ఎఐసీసీ పిలుపు మేరకు శుక్రవారం ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం విజయవంతమైంది. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం నుంచి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో 25 బస్సులు ఏర్పాటు చేయగా, సుమారు 2వేల మంది కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ జెండాలు చేతబట్టి, నినాదాలు చేస్తూ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సభ వేదికపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొని, పార్టీ ముందున్న లక్ష్యాలు, రాష్ట్రంలో పార్టీ తీసుకోబోయే నిర్ణయాలు, గ్రామ స్థాయిలో నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాలపై చర్చించారు. ఖర్గేతో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, పలువురు సీనియర్ నాయకులు పాల్గొని ప్రసంగించారు. కూకట్పల్లి నుంచి హాజరైన కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకలకు మేయర్ విజయలక్ష్మికి ఆహ్వానం



**మేడ్చల్- జూలై 5:(నవభూమి ప్రతినిధి)** మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ షిరిడి సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో సాయి బాబా దేవాలయంలో నిర్వహించే గురు పౌర్ణమి వేడుకలకు ఆలయ కమిటీ మెంబర్ బాలు యాదవ్ హైద్రాబాద్ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి ని శాలువతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందచేశారు. ప్రతి సంవత్సరం శ్రీ షిరిడి సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం సైతం మేడ్చల్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయి సంస్థాన్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలకు హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని ఆహ్వానించారు.

## మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ లేక్ వ్యూ కాలనీలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పర్యటించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కాలనీ వాసులకు కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు ముఖ్యంగా రోడ్లపై చెత్త, డ్రైనేజీ, విధి కుక్కల బెడదా మరియు చెత్త సేకరణ సమస్యలను మాజీ డిప్యూటీ మేయర్ కుతెలియజేశారు. వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి కాలనీలో చెత్త రోజు రోజు తొలగించాలని అవసరమైతే ప్రైవేట్ వాహనాలను నియమిస్తానని తెలియజేసారు. రోడ్లపై దారికి అడ్డంగా వెహికల్ పెట్టవద్దని పెడితే వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధి కుక్కల గురించి బ్లుక్రాస్ వాళ్లకు సందేశం ఇస్తామని కాలనీలో ఎలాంటి సమస్య ఉన్ననా దృష్టికి తీసుకువస్తే నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ ఒక్క కార్యక్రమంలో లేక్ వ్యూ కాలనీ వాసులు, ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు, పాల్గొన్నారు

## అమ్మవారిని దర్శించుకోనిప్రత్యేక పూజలు నిర్వహించిన, ఆలయ ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేటలో వెలసినటు వంటి శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో పది రోజులు వారాహి నవరాత్రులు అత్యంత వైభవ వేతముగా ప్రారంభమైనాయి ఇందులో భాగంగా ఈరోజు ఆఖరి రోజు అమ్మవారి ఆలయంలో ఆలయ ధర్మకర్త శ్రీమాన్ కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సత్యం స్వామి వారి ఆధ్వర్యంలో పాల్గొన్నారు.

## మెరిడియన్ పాఠశాల ఆధ్వర్యంలో రన్ ఫర్ సామాజిక అవగాహన

- పిల్లల్లో సామాజిక బాధ్యతను కలిగించడమే లక్ష్యం
- తల్లిదండ్రుల, పిల్లల మధ్య అనుబంధాన్ని పెంపొందిస్తాయి
- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు





**కూకట్‌పల్లి, జూలై 5 (నవభూమి ప్రతినిధి):** పిల్లల్లో ఆరోగ్య స్ఫూర్తి, హరిత పర్యావరణం, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కూకట్‌పల్లి మెరిడియన్ స్కూల్ ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి పాల్గొన్న ఈ సామాజిక రన్ కార్యక్రమం ఆసక్తికరంగా సాగింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన జుంబా డ్యాన్స్‌లో చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రోడ్ సేఫ్టీపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక పలువురిని ఆకట్టుకుంది. పిల్లల్లో సామాజిక బాధ్యతను కలిగించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం వివరించింది. ఇలాంటి కార్యక్రమాలు తల్లిదండ్రుల, పిల్లల మధ్య అనుబంధాన్ని పెంపొందించడమే కాకుండా, సామాజిక అంశాలపై అవగాహనను పెంచుతాయన్నారు. ఇవి పాఠశాల గదులకు పరిమితంగా కాకుండా సమాజానికి ఉపకరిస్తాయిని యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం మొక్కలను అందించి హరితహారం పట్ల ఆదరణ చాటింది

## బాసర ఐఐఐటిలో సీటు సాధించిన బీసీ గురుకుల విద్యార్థులు

- అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్,
- ఎంజేపి సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు






**హైదరాబాద్ జూలై 5 (నవభూమి ప్రతినిధి):** మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ గురుకుల పాఠశాలలో చదివి బాసర ఐఐఐటి లో సీటు సాధించిన విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సెక్రటరీ శ్రీధర్, ఎంజేపి సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు. చార్మినార్ బీసీ గురుకుల బాలికల పాఠశాలలో పదోతరగతి చదివిన దేవికా నందిని, రామగుండం నుంచి శ్రీతేజ, నిజామాబాద్ జిల్లా నుంచి జయశ్రీ, ప్రవీణ, ఎం. అరవింద్, నవాబ్ పేట నుంచి కె. జగదీష్, జె. రవి, ఖానాపూర్ నుంచి లిప్సా, సంగారెడ్డి జిల్లా నుంచి ఎం. అశ్విని, కె. ప్రసన్న, కరీంనగర్ జిల్లా ఆర్. సిరి, జె. రామేశ్వరి, మోక్షిత్, శీను నాయక్, శ్రీ చరణ్, సిహెచ్ విజయకుమార్, వంశీకృష్ణ, మెదక్ నుంచి నవ్యశ్రీ, జాగృతి మరికొందరు విద్యార్థులు ఐఐఐటీ బాసరకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు . ఈ ఏడాది పదోతరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు అత్యుత్తమ విద్యాసంస్థల్లో ఉన్నత విద్యలో సీట్లు సాధించడం ఆనందంగా ఉందన్నారు. బీసీ గురుకుల విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఉన్నత విద్యా సంస్థల లో ప్రవేశం కోసం అవసరమైన శిక్షణను అందిస్తున్నామని శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## ప్రజా పాలన సంక్షేమమే అభివృద్ధి లక్ష్యం

- 7 కోట్ల 77 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జులై 5 (నవభూమి) :** ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ ధర్మపురి ప్రదీప్ ఆధ్వర్యంలో నూతనంగా చేసిన అభివృద్ధి పనులకు నిధులు ఏడు కోట్ల 77 లక్షల రూపాయలతో నిర్మాణాలు చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు రైతుల రుణమాఫీతో పాటు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పంపిణీ చేపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా దేశ చరిత్రలోనే నిలిచింది అన్నారు. అన్ని వర్గాలకు ప్రజలకు ఉచిత సన్న బియ్యం పథకం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి పెద్దపీట వస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చిత్త శుద్ధితో ఉందని తెలిపారు. ప్రజల సంక్షేమం కొరకు నిరంతరము కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యం: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ -బి, సీ బస్తీలలో సుమారు 47.00 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపుగా అభివృద్ధి చేయడమే మా బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, శశి, బాబు గౌడ్, సయ్యద్ సాజిద్, ఇందిరా గౌడ్, త్రివేణి, నాని, పాపులు గౌడ్, మజ్జి శ్రీను, జయ కృష్ణ, మనోజ్, ముంతాజ్, గిరి, బండ మహేందర్, బ్రహ్మానంద చారి, హనుమంతు, సత్యనారాయణ, గణేష్, వెంకటేష్, మహమూద్, అంజయ్య నగర్ - బి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్, ఉపాధ్యక్షులు సోమేష్, ప్రధాన కార్యదర్శి కిరణ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుచ్చిబాబు, లక్ష్మారెడ్డి, వీరేశం, సంజీవరెడ్డి, సత్యనారాయణ, కృష్ణ, జంగారెడ్డి, నందకుమార్, దుర్గాప్రసాద్, రాజు, జయశ్రీ, భూలక్ష్మి, బాలలక్ష్మి, రాధా, అమరావతి, అంజయ్య నగర్ -సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గురువయ్య, ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, ఉపాధ్యక్షులు పాండు, కోశాధికారి అశోక్ గౌడ్, కాలనీ నాయకులు నాగరాజు ముదిరాజ్, బాబురావు, అరవింద్, రాము, రమేష్, యాదగిరి, భీమయ్య, రాజశేఖర్, లాలయ్య, సుధాకర్, వెంకటయ్య, లక్ష్మి, లలిత, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఫోన్లు అప్పగించిన ఎస్సై

**ఎర్రుపాలెం, నవభూమి, జులై 5:** ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాలలో ఫోన్లు దొంగలించబడడంతో బాధితులు ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేసి ఎస్సై ఎం రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంక్వైరీ చేసి వాటిని పట్టుకొని బాధితులకు శని వారంఅందజేశారు.ఎర్రుపాలెం,రాజుపాలెం,తెల్లపాలెం,సకినవీడు గ్రామాలకు చెందిన బాధితులు తమ ఫోన్లు పోయిన వని పోలీస్ స్టేషన్కులో దరఖాస్తు చేసు కొనగా అట్టి ఫిర్యాదిపై ఎస్సై ఎం రమేష్ కుమార్ స్పందించి తగు చర్య నిమిత్తము అట్టి బాధ్యతలను కానిస్టేబుల్ ఉపేంద్ర కృష్ణకు అప్పగించారు.అట్టి మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి సంబంధిత బాధితులకు ఎస్సై రమేష్ కుమార్ సమక్షంలో అప్పగించారు.

## నేషనల్ డాక్టర్ డే సందర్భంగా హైదరాబాద్ జిల్లా శాఖ

# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సిఎస్) అవార్డులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 5:** నేషనల్ డాక్టర్ డే సందర్భంగా హైదరాబాద్ జిల్లా శాఖలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సిఎస్) నిర్వహించిన తెలంగాణ గవర్నర్, శ్రీ జిష్ను దేవ్ వర్మ ప్రధాన అతిథిగా మెడికల్ ఎక్సలెన్స్ అవార్డులను ప్రధాన అతిథిగా పొందారు. ఈ వేడుక హైదరాబాద్ లోని శాప్రుస్కాతి, రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. తన ప్రసంగంలో, గవర్నర్ భరత్ రత్న డాక్టర్ బి.సి. రాయ్, అతను సాధించిన దయగల నైతిక ఆరోగ్య సంరక్షణ వారసత్వాన్ని నొక్కిచెప్పాడు. తెలంగాణ అంతటా వైద్యుల అలసిపోని అంకితభావాన్ని ప్రశంసిస్తూ, గవర్నర్ ఒక వైద్యుడికి నిజమైన బహుమతి అవార్డులను ప్రదానం చేయడానికి మించి మానవత్వానికి నిస్వార్థ సేవలో ఉందని వ్యాఖ్యానించారు.ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు వెల్నెస్-సెంట్రిక్ విధానాలలో భారతదేశం యొక్క పురోగతిని ప్రతిబింబిస్తూ, గవర్నర్ వైద్య సోదరభావం యొక్క సభ్యులను తక్కువ మంది ప్రయోజనం కోసం స్వచ్ఛందంగా తమ నైపుణ్యాన్ని విస్తరించాలని కోరారు. “షధ రంగంలో వాణిజ్యం నుండి కరుణకు వెళ్దాం” అని ఆయన నొక్కి చెప్పారు.మొబైల్ మెడికల్ యూనిట్లు, బ్లడ్ డొనేషన్ క్యాంపెయిన్స్, సిపిఆర్ ట్రైనింగ్, ఎల్డర్ కేర్ ప్రోగ్రామ్‌లు విభిన్న అబ్డ్‌బుల్ కోసం సేవలతో సహా విస్తృత ఆరోగ్య ట్రీచ్ కోసం గవర్నర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీని ప్రశంసించారు. మసాబ్ ట్యాంక్ వద్ద కొత్త రక్త కేంద్రాన్ని స్థాపించడం సాధారణ షధ సంస్థలు పెద్ద వెల్నెస్ కార్యక్రమాలను ప్రవేశ పెట్టడానికి యొక్క ప్రణాళికలను ఆయన ప్రశంసలతో గుర్తించారు. తెలంగాణ నుండి విశిష్ట వైద్యులు ప్రజారోగ్యానికివారుఆదర్శప్రాయమైన కృషి చేసినందుకు సత్కరించారు. గవర్నర్ వైద్య సమాజానికి వారానికి కనీసం ఒక రోజు అయినా స్వచ్ఛంద

















# కాంట్రాక్టర్ ఇంటి ముందు నిరసన బావుటా

- బకాయిలు చెల్లించాలని నిరసన వ్యక్తం చేసిన నిర్మాణ కార్మికులు
- జగద్గిరిగుట్ట, కొల్లూరు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసినా న్యాయం జరగడం లేదని ఆవేదన





**కూకట్‌పల్లి, జూలై 5, (నవభూమి ప్రతినిధి):** తెల్లాపూర్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న ఫణీంద్ర చౌదరి ఇంటి ఎదుట శుక్రవారం నిర్మాణ కార్మికులు ధర్నాకు దిగారు. ఆల్విన్ కాలనీ ఈస్ట్ సాయినగర్‌లో ఉన్న ఫణీంద్ర నివాసం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఎస్ ఎల్ పి ఎంటర్‌ప్రైజెస్ పేరిట రాజు అనే వ్యక్తి సబ్‌కాంట్రాక్టు తీసుకొని కోటి రూపాయల విలువైన పనులు చేసినట్టు తెలిపారు. అయితే కొంత మొత్తాన్ని చెల్లించినప్పటికీ, సుమారు 35 లక్షల వరకు బకాయిలు మిగిలినట్లు కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తుండటంతో న్యాయం కోసం వీరంతా రొట్టెక్కాల్సిన పరిస్థితి వచ్చింది. తాను చేసిన పనులకు సంబంధించిన బిల్లులు అన్ని చూపించినా ఫణీంద్ర నుంచి ఎటువంటి స్పందన రాలేదని రాజు అనే కాంట్రాక్టర్ ఆరోపించారు. కార్మికులు డబ్బుల కోసం నిత్యం తనను వేధిస్తున్నారనీ, ఫణీంద్ర తమతో ఒప్పందం లేదంటూ, చెల్లింపులు జరిపినట్లు రిజిస్టర్ బుక్కులు చూపిస్తూ తప్పుదారి పట్టిస్తున్నాడనీ తెలిపారు. ఈ సమస్యపై జగద్గిరిగుట్ట మరియు కొల్లూరు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసినప్పటికీ ఫణీంద్ర పోలీసు స్టేషన్ల కు హాజరుకావడం లేదని వాపోయారు. అధికారులు స్పందించి బకాయిలు ఇప్పించి తమకు న్యాయం చేయాలని కోరారు

# కేర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన







**ఇబ్రహీంపట్నం, జులై 5 (నవభూమి ప్రతినిధి):** చదరఘాట్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంచాల మండలం తిప్పయిగూడ గ్రామంలో కేర్ ఆసుపత్రి వైద్యులు హెచ్ సీఓఓ ప్రవీణ్ యెడ్డల, డాక్టర్ సీతారాం నాయక్ లు రోగులకు శనివారం ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ సంబంధిత వైద్య సేవలను వైద్యులు ప్రజలకు అందించారు. ఈ సంధర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ ఆసుపత్రి కృషి చేస్తోందని చెప్పారు. ప్రజలు గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాండు, కేర్ హాస్పిటల్ మేనేజర్ ప్రభాకర్ మచ్చ, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**ఎర్రుపాలెం, నవభూమి, జులై 5:** ఈ నెల 9వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీసభ్యులు దివ్వెల వీరయ్య కోరారు. ప్రధానిమోడీఅవలంబిస్తున్నకార్మికచట్టాల మార్పుల వలన ఉద్యోగ భద్రత కోల్పోతు న్నారనిదేశసంపదను ధనవంతులకు దోచి పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారనివీరయ్య విమర్శించారు.మండలకేంద్రంలోని రామి శెట్టి పుల్లయ్య భవనము నందు ఈనెల 9 వ తారీఖున జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడం కోసం అఖిల పక్షాల ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి సిపిఎం,కాంగ్రెస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9వ తారీకు జరగనున్న సమ్మె కేంద్ర ప్రభుత్వం ప్రజలపైమోపుతున్న భారాలకు,దాడులకు వ్యతిరేకంగా జరగనున్న ప్రజాపోరాటమని అన్నారు.ఉపాధి హామీ పథకం నిధులు తగ్గింపు సెక్యులర్ రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ బిజెపి అమలు చేయాలని చూస్తున్న విధానాలను వాటి వలన ప్రజలకు జరిగే నష్టాలకు వ్యతిరేకంగా 9వ తారీఖున నిర్వహిస్తున్న సమ్మెలో అన్నిపార్టీలు పాల్గొని మోడీ అవలంబించబోతున్న విధానాలకు బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కడియం శ్రీనివాసరావు, మెట్టు కృష్ణ,సిపిఎం పార్టీ నాయకులు సగుర్తి సంజీవరావు,గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నాగులవంచ వెంకట్రామయ్య,దూదిగం బసవయ్య తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

- **సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు**
- **దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి**
- **టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య**



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని,ఈ వైఖరిని జర్నలిస్టులు ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుస్తున్నా. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం వరంగల్ లోని కెమిస్ట్రీ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా తృతీయ మహాసభ విజయవంతంగా జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ప్రజల మద్దతు కోరతామని ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని ఆ యూనియన్ లు తమ జేబు సంస్థగా మార్చుకున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని పాలకులు, జర్నలిస్టు సంఘాలు సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలన్న నిబంధనను పాలకులు తుంగలో తొక్కి దొడ్డిదారిన పైరవీలకు ప్రాధాన్యమిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని గుర్తించి జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు.విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జర్నలిస్టులు పాలకులకు ఊడిగం చేయాల్సిన అవసరం లేదని, ప్రజల పక్షాన నిలిచి ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని, సభ్యులందరు సమిష్టిగా ఉండాలని అన్నారు. సీనియర్ జర్నలిస్టు, ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్, ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలుమారి గోపాల్, చుంచు అయిలయ్య, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, జనగామ జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, సీనియర్ జర్నలిస్టు సానిక్ తదితరులతో పాటు వివిధ పత్రికలు,చానళ్ళకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ నూతన కార్యవర్గం ఎన్నిక.** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా తృతీయ మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జక్కుల విజయ్ కుమార్ (మెట్రో ఈవినింగ్), జిల్లా కార్యదర్శిగా బొట్ల స్వామిదాసు (నవభారత్), కోశాధికారిగా భానోత్ సురేష్ (మెట్రో), ఉపాధ్యక్షులుగా వెల్ది రాజేందర్ (ప్రజాదర్బార్), కుర్మిల్ల దుర్గారావు (మనం), సహాయ కార్యదర్శులుగా బావుండ్లపల్లి కిరణ్ (నవతెలంగాణ), ఆకోజు సాంబయ్య (ఆర్టిఐ నీఘా), బాదం సురేష్ (వాయిస్ ఆఫ్ వార్డ్), జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామిదాసు (మెట్రో), సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాలడుగు సురేందర్ (అక్షిత), అడువ నర్సింగరావు (సూర్య), జాతీయ కౌన్సిల్ సభ్యులుగా బుడిగి మల్లేశం (మనం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# తొలి ఏకాదశి

## హిందువుల మొదటి పండుగ తొలి ఏకాదశి

**ఖమ్మం నవభూమి జూలై 6:** ఈ తొలి ఏకాదశి పర్వదినం నుంచే పండగలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి వరసగా వినాయక చవితి, దసరా , దీపావళి , సంక్రాంతి పండగలు ఒకదాని తర్వాత ఒకటి వస్తాయి.

ఏకాదశి అత్యంత ముఖ్యమైన ఉపవాసాలలో ఒకటి. హవన యజ్ఞం, వేద ఆచారాల కంటే ఏకాదశి ఉపవాసం ఎక్కువ ఫలవంతమైనదిగా చెబుతారు. ఈ రోజున విష్ణువును పూజించి, ఉపవాసం ఉండటం ఆచారం.

హైందవ సంప్రదయంలో తొలి ఏకాదశి పండుగకి విశేషమైన స్థానముంది. దీన్నే చశయని ఏకాదశి లేదా చహరివాసరం లేదా పేలాల పండుగ అని కూడా పిలుస్తారు. జూన్ 26 నుంచి ఆషాఢ మాసం ప్రారంభమైంది. లిఈ ఏడాది 2025 చజులై 6వ తేదీన ఈ తొలి ఏకాదశి పండుగ జరుపుకోనున్నారులి. ఏకాదశి అంటే 11 అని అర్థం. ఇందులో విశేషం అంటే ఏమిటంటే.. మనకుండే 5 చజ్ఞానేంద్రియాలు,
5 కర్మేంద్రియాలు.. వీటన్నింటినీ కలిపి పనిచేయించే మనస్సు (అంతరేంద్రియం). ఈ 11 ఇంద్రియాలు ఏకోన్ముఖంగా శ్రద్ధతో శ్రీ చమహావిష్ణువును స్మరించే సమయమే ఈ చఏకాదశి పండుగ. ఈ నేపథ్యంలో తొలి ఏకాదశి పండుగ విశిష్ట, పూజా విధానం గురించి తెలుసుకుందాం..

సాధారణంగా ఒక ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. వీటిలో చఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశిగా పిలుస్తారు. హిందూ పురాణాల ప్రకారం.. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై సుమారు 4 నెలల పాటు శయనిస్తాడు. అనంతరం అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే చకార్తీక శుద్ధ ఏకాదశి (ప్రబోధినీ ఏకాదశి) రోజున శ్రీమహావిష్ణువు తిరిగి మేల్కొంటాడట. శ్రీ మహావిష్ణువు నిద్రించే ఈ 4 నెలల్ని చాతుర్మాసాలుగా అభివర్ణిస్తారు. తొలి ఏకాదశి నుంచి ఈ నాలుగు నెలల పాటు చాతుర్మాసదీక్షను ఆచరిస్తారు.

## పేదలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోం

### పట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

### డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అండగా ఉంటాం

### డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట పేదల జీవితాలతో చెలగాటాలొద్దు

**ఇబ్రహీంపట్నం, జులై 5 (నవభూమి ప్రతినిధి):** నిరుపేదలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, వారితో కలిసి ప్రభుత్వంపై పోరాడతామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంచాల, నోముల, లింగంపల్లి గ్రామాల్లో 96 మంది గూడు లేని నిరుపేదలకు జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, వీడియో గ్రాఫ్ సమక్షంలో లాటరీ విధానం ద్వారా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించారు. అయితే ఇటీవల కొంతమంది లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇళ్లలోకి అనధికారికంగా గృహప్రవేశం చేశారు. దీంతో కొంతమంది లబ్ధిదారులపై కేసులు నమోదయ్యాయి. ఈ విషయం తెలుసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి వారికి అండగా నోములలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల స్థలానికి చేరుకుని, గతంలో కేటాయించిన లబ్ధిదారులకు పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సంబంధిత అధికారులను సంప్రదించి, లబ్ధిదారుల హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వారికి మంచినీటి, ఎలక్ట్రిక్ సౌకర్యాలు అందజేసేలా మంచిరెడ్డి గారు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఎంతో మంది నిరుపేదలకు గూడు కల్పించేందుకు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి ఇండ్లను కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేటాయింపులను రద్దు చేస్తూ కొత్త లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్, అనుచరులకు కేటాయించాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు అనేక పథకాలు అందాయని వాటిలో భాగమే ఈ డబుల్ బెడ్ రూమ్లని స్పష్టం చేశారు. తాము లబ్ధిదారుల పక్షాన నిలబడతామని, వారికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గతంలో గుర్తించిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అన్ని వసతులు కల్పించి అంది ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీరాల రమేష్, బహదూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, మాజీ ఎంపీపీలు నర్మదా లచ్చిరాం, మంకు ఇందిరా, దండేటికార్ రవి, నర్సింగ్ వెంకటేష్ గౌడ్, చిందం రఘుపతి, జంబుల కిషన్ రెడ్డి, బత్తుల కిషన్ రెడ్డి, నూతన గంటి శేఖర్, బద్రీనాథ్ గుప్తా, జానీ పాషా, చిందం జంగయ్య, నాయకులు, కార్యకర్తలు, డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు







## విద్యార్థులు ఏఐ, రోబోటిక్స్ వంటి సాంకేతిక రిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

- బిఆర్ఎస్ విప్,ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో రోబోటిక్, ఏఐ ల్యాబ్ ప్రారంభం







**కుత్బుల్లాపూర్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)-** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భగత్ సింగ్ మార్గ్ లో గల చైతన్య విద్యానికేతన్ పాఠశాలలోనూతనంగా ఏర్పాటుచేసినరోబోటిక్ల్యాబ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ఏ.ఐ.తరగతి గదులను బిఆర్ఎస్విప్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గఎమ్మెల్యేకేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నేటి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని ఎదగాలని విద్యావిధానంలో వస్తున్న మార్పులక నుగుణంగా రోబోటిక్ విద్య ఎంతో అవసరమన్నారు. విద్యా వ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న మార్పులకు అనుగుణంగా సాధారణ విద్యతోపాటు, సాంకేతిక విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముందుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చైతన్య పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల యాజమాన్యానికి అయన అభినందనలు తెలిపారు.రోబోటిక్ ద్వారా సులభతరంగా పాఠ్యాంశాలు విద్యార్థులు అర్థం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారి, కార్పొరేటర్ జగన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.నాగరాజు, కోశాధికారి పరుశురాం గౌడ్, వివిధ ట్రస్మా కే.శ్రీనివాస్ చారి, నర్సిరెడ్డి, శ్రీకాంత్, సుశీల్ కుమార్, కాశిరెడ్డి, సుబ్రహ్మణ్యం, షోయబ్, అంజన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, ధన్ సాగర్ తో పాటు వివిధ పాటల కరస్పాండెంట్ లు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ముందు ఎన్ఎస్‌యు ధర్నా

- కళాశాల అద్దాల ధ్వంసం
- విద్యార్థులనుంచి అధిక ఫీజుల వసూలు చేస్తున్న నర్సింహా రెడ్డి కళాశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- ధర్నాకు దిగిన ఎన్ఎస్ యుఐ నాయకులను పోలీసుస్టేషన్‌కు తరలింపు










**మేడ్చల్ - జూలై 5:(నవభూమి ప్రతినిధి)** మైసమ్మ గూడ లోని నర్సింహా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో ధర్నా చేసిన ఎన్ఎస్ యుఐవిద్యార్థి సంఘ నాయకులు పరీక్షలు రాసేందుకు అటెండెంట్స్ లేదని సాకులు చెప్తూ విద్యార్థుల దగ్గర నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ,కళాశాల ముందు ఆందోళనకు దిగిన విద్యార్థులు.ఈ క్రమంలో కళాశాల లోని అద్దాలను ధ్వంసం.మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్రిక్తత నెలకొంది. ఎన్ ఎస్ యు ఐ నేతలు కళాశాల ముందు ఆందోళన చేయడానికి రాగా ఫ్యాకల్టీ, ఎన్ ఎస్ యు ఐ నేతల మధ్య నెలకొన్న వివాదం అద్దాలు పూల కుండీలు, చెట్ల కుండీల ను ధ్వంసం చేసే వరకు వెళ్లాయి. కండోనేషన్ ఫీజు కింద విద్యార్థుల నుండి నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం భారీ ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారు అంటూ ఎన్ ఎస్ యు ఐ నాయకులు నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఆందోళనకు దిగారు.ఈ ఆందోళన చినికి చినికి గాలి వానలా మారింది. కళాశాల ఫ్యాకల్టీ తమ పట్ల దురుసుగా ప్రవర్తించారు అంటూ ఎన్ ఎస్ యు ఐ నేతలు కళాశాలలోని అద్దాలను, పూల కుండీలను,చెట్ల కుండీలను ధ్వంసం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు తో ఆడుకుంటున్న నర్సింహా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కళాశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు ఎన్ ఎస్ యు ఐ నేతలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# వెంకటేశ్వరునికి ఘనంగా నిత్యకళ్యాణం



**ఎర్రుపాలెం, నవభూమి, జులై 5:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీవెంకటేశ్వర స్వామి వారికి ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారు,అమ్మవార్లు ముత్యాల కవచ అలంకారరూపంతో భక్తులకు దర్శనమిచ్చారు.స్వామివారికి అర్చకులు పంచామృతాలతో సర్వాంగ అభిషేకం నిర్వహించారు.స్వామివారికి అమ్మవార్లకు నిత్యకళ్యాణం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,అర్చకులు శ్రీనివాస ఆధ్వర్యంలో కంకణాల ధారణ,మాంగల్య ధారణ,తలంబ్రాలు వేడుక కల్యాణమును అంగరంగ వైభవంగానిర్వహించారు.భక్తు లు స్వామివారిని అమ్మవారిని దర్శించు కుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళ భక్తులు పొంగళ్ళుచేసి స్వామి వారికి నివేదన సమర్పించారు.ఈ కార్య క్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,సూపర్నెంటెడ్ విజయ కుమారి, సీనియర్అసిస్టెంట్ సోమయ్య,జూనియ ర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,అర్చ కులు మురళీమోహన్ శర్మ,ఎం వెంకట రమణ,రాజీవ్ శర్మ,కే రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి,చక్రధర్,ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ మృతి

## కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



**పాల్వంచ టౌన్ జూలై 5 నవభూమి ప్రతినిధి:** సీనియర్ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కాంట్రాక్టర్ పైడిపల్లి మనోహర్ రావు అనారోగ్యంతో మరణించారు. శనివారం పాల్వంచ పట్టణ పరిధి గట్టాయిగూడెం లోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన భౌతిక కాయం మీద కాంగ్రెస్ జెండా కప్పి కొత్వాల తో పాటు కాంగ్రెస్ శ్రేణులు సంతాపం తెలిపారు. మనోహర్ కుమారుడు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ ను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, నాయకులు మహిపతి రామలింగం, కాల్వ భాస్కరరావు, ఎస్వీఆర్కే ఆచార్యులు, కనగాల నారాయణ, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, వై వెంకటేశ్వరరావు, పులి సత్యనారాయణ, ధారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య చౌదరి, మాలోత్ కోటి నాయక్, కాపా శ్రీను, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, దప్పు రాము, నల్లమల సత్యం, ఎస్కే షఫీ, కాటుమాల విజయబాబు, జగన్నాథం అజిత్, వేణు, రమేష్, చందు, కిరణ్, రాంబాబు, దాసరి యాకయ్య, ఎస్.కె భాషా తదితరులు పాల్గొన్నారు

# వండర్ కిడ్స్ టీచర్స్ ట్రైనింగ్ వర్క్‌షాప్ విజయవంతం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** టిఆర్ఎస్ఎంఏ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన "వండర్ కిడ్స్ టీచర్స్ ట్రైనింగ్ వర్క్‌షాప్" హైదరాబాద్‌లో జయప్రదంగా ముగిసింది. పద్ధతిలో నడిపిన ఈ వర్క్‌షాప్ ప్రీ-ప్రైమరీ నుండి 3వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులకు ఆధునికమైన, పిల్లలకు అనుకూలమైన బోధన విధానాలను పరిచయం చేసింది.

**ఈ పద్ధతిలో ముఖ్య లక్ష్యాలు:**

పూర్తయ్యే సమయానికి విద్యార్థులు ఆంగ్ల పత్రికలు చదవగలగాలి, కోట్లు వరకు అంకెలను గుర్తించగలగాలి.

1వ తరగతి పూర్తయ్యే సమయంలో 5వ తరగతి ఆంగ్ల పాఠ్యపుస్తకాల నుండి డిక్టేషన్ రాయగలగాలి. విశాఖపట్నంలోని ది స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్కు చెందిన శ్రీ రాము నాయుడు, శ్రీమతి వాణిశ్రీ , శ్రీమతి శార్వాణి ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్‌లుగా నడిపించారు. భాషా అభివృద్ధి, సంఖ్యా చైతన్యం, ప్రాథమిక గణితం, నైతిక విలువలు, సాంస్కృతిక బోధన వంటి అంశాలపై వివరంగా చర్చ జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన 189 మంది ఉపాధ్యాయులు ఈ వర్క్‌షాప్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు, విద్యా నికేతన్ ఛైర్మన్ సదుల మధుసూధన్ , NISA & TRSMA జాతీయ సలహాదారు, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ ఛైర్మన్, ప్రముఖ విద్యావేత్త డా. కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఇతర ప్రముఖులు మల్లేశ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాగరాజు, దేవేందర్ రెడ్డి, అప్పారావు, హల రాజు, ఫారూక్, అభిషేక్ రెడ్డి కొమటిరెడ్డి, సవితా సాయి, అశోక్, మాధవి సాంఘి, షాను తదితరులు పాల్గొన్నారు. ఈ రెండు రోజుల శిక్షణలో FYP & PYP (ఫౌండేషన్ ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్) గురించి, చిన్న వయస్సులో భాష, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించాలంటే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు శిక్షణ పొందిన తల్లిదండ్రులు అవసరమని అభిప్రాయపడారు. "ఉపాధ్యాయులే సమాజ మార్పుకు మూలస్తంభాలు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఇద్దరూ ఆధునిక విద్యా విధానాలపై అప్‌డేట్ అవుతుండాలి" అని డా. కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయులు ఇచ్చిన అభిప్రాయాలు పాజిటివ్‌గా ఉండటంతోపాటు, వారు ఈ శిక్షణలో పొందిన జ్ఞానం తమ తరగతుల్లో అమలుపరచగలవారని తెలిపారు. రాము నాయుడు ప్రతి శనివారం ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తూ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు మద్దతు అందిస్తామని తెలిపారు









# పెట్టుబడిదారుల కోసం

# కార్మిక వర్గాన్ని బలి చేస్తున్న కేంద్రం

- నాలుగు లేబర్ కోడ్లన్నీ వెంటనే రద్దు చేయాలి
- సమ్మె పోస్టర్స్ ఆవిష్కరణ

**సత్తుపల్లి నవభూమి జులై 5 :** పెట్టుబడిదారుల కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని బలి తీసుకుంటుందని పి ఎస్ సి డబ్ల్యు యు రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ అన్నారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం జరిగిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడం కోసం నూతన మార్కెట్ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్పొరేట్లకు అనుకూల విధానాలను అమలు చేసేందుకు తీవ్రమైన కృషి జరుపుతుందన్నారు. వీటిని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఈనెల తొమ్మిదిన సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జయప్రదం కోసం కార్మిక వర్గం రైతాంగం సమ్మెలో పాల్గొనాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ పిలుపునిచ్చారు. శనివారం సింగరేణిలో సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడున్నర శతాబ్దల లో కేంద్రంలోని పాలకవర్గాలు కార్మిక హక్కులపై ఏదో ఒక స్థాయిలో నిరంతరం దాడి చేస్తూనే ఉన్నారన్నారు. అధికార పార్టీలకు పూర్తి మెజార్టీ లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్న బూర్జో పార్టీల సహకారంతో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అమలుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం మతోన్మాద పాలకులు ఈ నాలుగు కోడ్స్ అమలుకు సిద్ధమవుతుందన్నారు. ప్రభుత్వం అనుసరించే కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసర్వించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్నికోరారు . మన ముందు తరాల వారు అనేక త్యాగాలు చేసి రక్తం చిందించిన ఫలితంగా అనేక హక్కుల సాధించుకున్నామ న్నారు. ఈ హక్కులను కాపాడుకునేందుకు కార్మికులు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని శరత్ పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలన్నారు. కనీస వేతనం నెలకు రూ 26000 గా నిర్ణయించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. నెలకు కనీస పెన్షన్ కార్మికులకు 9000 ఇవ్వాలన్నారు. అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులతో సహ అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల ప్రసాదు, కనకయ్య, జి శ్రీను, వై సుందర్ రావు, కే ఆనందరావు, బి వెంకటేశ్వర్లు, కే శ్రీను, ఎస్.కె అప్రోచ్, ఈ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

